
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పల్నాడు జిల్లా వార్తలు

3

మంగళవారం 7 అక్టోబరు 2025

రిజర్వుడు బోగీల్లోకి జనరల్ టిక్కెట్ ప్రయాణికులు

● టార్గెట్ల కోసం ఫైన్లు రాసి పట్టించుకోని టీసీలు ● ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని ఆర్‌పీఎఫ్ సిబ్బంది ● ఇబ్బందులు పడుతున్న కన్‌ఫర్మ్‌డ్ టిక్కెట్ ప్యాసింజర్లు

6లో..

కృత్రిమ మేధతో వ్యవసాయ రంగంలో కొత్త విప్లవం

● తేలిగ్గా పంట ఆరోగ్య విశ్లేషణ, నేల సామర్థ్యం పరీక్షలు ● వాతావరణం అంచనాతో పంట నష్టం తగ్గింపు ● ఎన్జీ రంగా రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ సత్యనారాయణ

పైకొచ్చిన.. పాతాళగంగ

- గణనీయంగా పెరిగిన భూగర్భ జలాలు
- అందుబాటులో 66.1 టీఎంసీల నీరు
- వ్యవసాయ బోర్లకు తీరిన నీటి కొరత
- పల్నాడు జిల్లాలో అత్యధికం

కురిసిన మేఘం.. ఊటెక్కిన భూమి!



నకరికల్లు వద్ద బోర్లతో పొలాలకు నీరు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

భూగర్భ జల కొరత దాదాపు తీరింది. వేసవికి కొన్ని ప్రాంతాల్లో 37 మీటర్ల లోతుకు జలాలు పడి పోతుండేవి. దీంతో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయం విదితమే. ప్రస్తుతం అడుగంటిన వంద లాది బోర్లకు మళ్లీ జలకళ సంతరించుకుంది. పల్నాడు జిల్లాలో ప్రధానంగా బొల్లాపల్లి, వెల్దుర్తి, మాచర్ల, దుర్గి మండలాల్లో వేసవిలో ప్రమాదకర స్థాయిలో భూగర్భ జలాలు పడిపోయాయి. ఈ ప్రాంతాల్లో కూడా ప్రస్తుతం భూగర్భ జలమట్టం పెరిగింది. వేసవిలో జిల్లా సగటు భూనీటి మట్టం 11.08 మీటర్లు కాగా ప్రస్తుతం 8.46 మీటర్లకు జలాలు పెరిగాయి. సగటున 2.66 మీటర్ల మేర నీరు పైకొచ్చింది. దుర్గి మండలంలో 7.49 మీటర్లు, వెల్దుర్తిలో 7.43 మీటర్లు, యడ్లపాడులో 6.65 మీటర్లు, అత్యంత నీటి ఎద్దడి మండలమైన బొల్లాపల్లిలో 4.20 మీటర్ల మేర భూనీటి మట్టం పెరిగింది. మూడు మీటర్ల లోపు లోతులో భూగర్భ జలాలు జిల్లాలోని 38.95 శాతం ప్రాంతంలో లభిస్తున్నాయి. 28.42 శాతం ప్రాంతంలో మూడు నుంచి ఎనిమిది మీటర్లలో.. ఎనిమిది నుంచి 20 మీటర్ల లోతులో 23.16 శాతం.. 20 మీటర్ల కన్నా ఎక్కువ లోతులో 9.47 శాతం.. ఉన్నట్టు భూగర్భ జలాల శాఖ వెల్లడించింది.

> వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. కాలువలకు పుష్కలంగా నీటి పరఫరా జరుగుతోంది. చెరువులు, కుంటలు నిండాయి. భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులకు జలకళ సంతరించుకుంది. ఎక్కడ చూసినా నీటి నిల్వలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. దీంతో పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. వ్యవసాయ బోర్ల ద్వారా సమృద్ధిగా పంటలకు నీరు అందుతోంది. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలా లు 1.25 నుంచి 3 మీటర్ల లోతులోనే అం దుబాటులో ఉన్నాయి. 66.1 టీఎంసీ ల నీరు అందుబాటులోకి వచ్చింది.

జిల్లాల వారీగా భూగర్భజల మట్టం

పల్నాడు సాధారణ వర్షపాతం 535.5 మి. మీ కాగా 560.6 మి.మీ వర్షపాతం నమో దైంది. ఈ జిల్లాలో 35.90 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయి.

బాపట్ల జిల్లా వేసవిలో సగటు భూ గర్భ నీటి మట్టం 3.93 మీటర్లు కాగా.. ప్రస్తుతం 2.96 మీటర్లకు చేరింది. 0.96 మీటర్ల నీటి మట్టం పెరిగింది. జిల్లా అంతటా నీటి మట్టం పెరగగా అద్దంకి, చినగంజాం, మార్టూరు నీటి మట్టం పెరగలేదు. మూడు మీటర్ల లోపు భూ నీటి మట్టం 65.31 శాతం.. మూడు నుంచి ఎనిమిది మీటర్ల లోపు 32.65 శాతం.. ఎనిమిది నుంచి 20 మీటర్లలోపు 2.04 శాతం ప్రాంతంలో నీరు ఉంది. కొల్లూరు మండలంలో 3.94 మీటర్లు, వేమూరులో 3.04 మీటర్ల మేర నీటి మట్టం పెరిగింది. బాపట్ల జిల్లా సాధా రణ వర్షపాతం 554.2 మి.మీ కాగా 514.6 మి.మీ నమోదైంది. జిల్లాలో 14.50 టీఎంసీల నీటి నిల్వలు అందు బాటులోకి వచ్చాయి.

గుంటూరు జిల్లాలో వర్షాలు దంచి కొట్టాయి. దీంతో భూగర్భ నీటి మట్టం కూడా 3.69 మీటర్ల మేర పెరిగింది. వేసవిలో జిల్లా సగటు నీటి మట్టం 5.37 మీటర్లు కాగా 1.68 మీటర్లకు పెరిగింది. 81.08 శాతం మూడు మీటర్ల లోతులోనే నీరు ఉంది. 18.92 శాతం మూడు నుంచి 8 మీటర్ల లోపు నీరు లభిస్తోంది. చేబ్రోలు మండలంలో 7.16 మీటర్లు.. గుంటూరులో 5.38 మీటర్లు, కొల్లిపరలో 4.70 మీటర్లు, పెదకాకాని మండలంలో 4.07 మీటర్ల మేర నీటి మట్టం పెరిగింది. జిల్లాలో సాధారణ వర్షపాతం 614.7 మి.మీ కాగా 825.5 మి.మీ నమోదైంది. జిల్లాలో 15.70 టీఎంసీల నీటి నిల్వ అందుబాటులోకి వచ్చింది.

ఇక నుంచి నూరుశాతం వ్యర్థాల సేకరణ

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం
- స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ సభలో కలెక్టర్ కృతికా శుక్లా



స్వచ్ఛ మునిసిపాలిటీ అవార్డును అందుకుంటున్న వినుకొండ కమిషనర్ సుభాష్ చంద్రబోస్

నరసరావుపేట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఇక నుంచి ఇళ్ల వద్దనే నూరు శాతం వ్యర్థాల సేకరణ జరగాలని, ఇందుకు మునిసిపాలిటీలు, పంచాయతీలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్‌హాల్‌లో సోమవారం జరిగిన సభలో 51 స్వచ్ఛ అవార్డులను కలెక్టర్ ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న సంస్థలను, అధికారులు, ఉద్యోగులను ఆమె అభినందించారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-2025 ప్రదానోత్సవం నిర్వహించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని సూచించారు. 9 నెలలు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. జిల్లాలో 527 గ్రామ పంచాయతీలు, 6 మునిసిపాలిటీలు, రెండు నగర పంచాయతీలు ఉన్నాయన్న కలెక్టర్.. మునిసిపాలిటీల్లో ప్రతి ఇంటి నుంచి 93 శాతం మేర చెత్త సేకరణ జరుగుతోందన్నారు. పంచాయతీల్లో ఇది 50 శాతంగా ఉందని చెప్పారు. లెగసీ వేస్ట్‌ను 80 శాతం ఇప్పటి వరకు తొలగించడం జరిగిందన్నారు. 2,788 మంది పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, 17 విభాగాల్లో 51 స్వచ్ఛ అవార్డులను అందించినట్టు పేర్కొన్నారు. స్వచ్ఛ పల్నాడు జిల్లాను సాకరం చేద్దామని కలెక్టర్ కృతికా శుక్లా పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంతో స్వచ్ఛ కార్యాక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, మునిసిపల్ కమిషనర్ జస్వంత్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకలి కేకలు



అల్లూరివారిపాలెంలో మూసి ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

నరసరావుపేట రూరల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆకలి కేక లు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవ డడంతో వారికి పౌష్టికాహారం అందని పరిస్థితి నెలకొంది. నరసరావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకులు అయిపోవడంతో చిన్నారులకు అన్నం వండలేని స్థితిలో ఆయాలున్నారు. దీంతో కేంద్రాల్లో చిన్నారుల హాజరు కూడా తగ్గిపోతోంది. నరసరావుపేట మండలంలోని అల్లూరివారిపాలెం, ములకలూరు గ్రామాల్లోని అంగ న్వాడీ సెంటర్లను సందర్శించగా.. ఈ విషయం తేటతెల్లమవుతోంది. ఇక్కడ మధ్యాహ్న భోజనం వండేందుకు సరుకులు లేకపోడంతో పిల్లలు నీళ్లు తాగి ఇంటికి వెళ్తున్న దృశ్యం కనబడింది. దీనిపై ఓ అంగన్‌వాడీ కార్యకర్తను ప్రశ్నించగా గడిచిన ఆరు రోజులుగా సరుకులు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. చిన్నారులకు తన ఇంటి నుంచి సరుకులు తెచ్చి.. వండి పెడుతున్నానని చెప్పారు. జిల్లా కేంద్రానికి కిలోమీటరు దూరంలో ఉన్న గ్రామాల్లోనే ఈ పరిస్థితి తలెత్తితే.. మారుమూల అంగన్‌వాడీ సెంటర్ల పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవు తున్నాయి. ఒక అంగన్‌వాడీ సెంటరులో 12 మంది చిన్నారులుంటే.. కేవలం ఇద్దరు మాత్రమే వస్తు న్నారు. ఉదయం 10 గంటలైనా సెంటర్లు తెరవడం లేదు. రేషన్ సరుకులు లేక పోవడం, ఉన్న చోట పిల్లలు లేకపోవడం కనిపించింది. దీనంతటికి కార ణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని తల్లిదండ్రులు అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు, 3 - 6 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అందిస్తోంది. పౌష్టి కాహారం కేంద్రాల ద్వారా అందక పోవడంతో.. సరుకులు దారి మళ్లుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

సరుకులు అయిపోయి ఆరు రోజులైనా.. పట్టించుకోని అధికారులు



ములకలూరులో తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం

తనిఖీలు చేసి చర్యలు తీసుకుంటాం

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి తెలిపారు. సక్రమంగా సెంటర్లు నిర్వహించని కార్య కర్తలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకులు అయిపోయిన సం గతి తన దృష్టికి తీసుకురాలేదని ఆమె వివరణిచ్చారు.

40 శాతం ప్రకృతి వ్యవసాయ విస్తరణే లక్ష్యం

ఎక్స్ అఫీషియో కార్యదర్శి బుడితి రాజశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న బుడితి రాజశేఖర్

గుంటూరు సిటీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం విజయవంతం అయ్యేందుకు ప్రభుత్వ అంకితభావమే ప్రధాన కారణమని వ్యవసాయ శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి బుడితి రాజశేఖర్ పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో 40 శాతం ప్రకృతి వ్యవసాయం విస్తరించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. బ్రెజిల్ ప్రతినిధులతో సోమవారం గుంటూరులోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రెండు రోజులుగా తూర్పు గోదావరి జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన బ్రెజిల్, యూఏఈ, శ్రీలంక దేశాలకు చెందిన 30 మంది ప్రతినిధులు తమ అనుభవాలు, పరిశీలించిన అంశాలను ఈ సమావేశంలో పంచుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో వస్తున్న సానుకూల మార్పు, ముఖ్యంగా మహిళలు పోషిస్తున్న క్రియాశీలక పాత్రను బృంద సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ మద్దతు, ప్రజా భాగస్వామ్యం, అంతర్జాతీయ పర్యటనలు సుస్థిర వ్యవసాయం బలోపేతంలో కీలక అంశాలని స్పష్టం చేశారు. బ్రెజిల్ వ్యవసాయ అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన వివియన్ లిబోరియో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయంలో చేస్తున్న అగ్రో ఎకాలజీ ప్రయత్నాలు బ్రెజిల్‌లో కుటుంబ వ్యవసాయం, సహకార వ్యవస్థలు, రసాయన వినియోగం తగ్గించే చర్యలతో సమాన దిశలో సాగుతున్నాయన్నారు. "నౌ" పార్టనర్స్ వ్యవస్థాపకుడు వాల్టర్ లింక్, బ్రెజిల్ బృంద సభ్యులు జోయిస్ రెండు రోజుల క్షేత్ర పర్యటనలో మట్టి ఆరోగ్యం, సూక్ష్మజీవ శాస్త్రం, బయో స్టిమ్యులెంట్లు, సంవత్సరం పొడవునా భూమి రక్షణ పంటలు, తొమ్మిది ప్రకృతి వ్యవసాయ సూత్రాల అనుసంధానంపై నేర్చుకున్న పాఠాలను వివరించారు. అమెజాన్‌కు చెందిన మారియో బ్రాగా డి గోస్ వాస్కోన్సెలోస్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా వివిధ పర్యావరణ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ నమూనాను అనుసరించేందుకు ఇది ఒక మార్గదర్శకంగా నిలిచిందన్నారు. సుస్థిర, పునరుత్పత్తి వ్యవసాయంలో రాష్ట్ర నాయకత్వాన్ని మరోకసారి నిర్ధారించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీఈఓ రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ, ఇంటర్నేషనల్ కో- ఆప రేషన్ ఇన్‌చార్జి స్వాతి,సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే తొలి పశువుల వసతి గృహం

సీఎం హామీ అమలుకు కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాలు

నరసరావుపేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): పశువులకు వసతి గృహాలు ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు మాచర్లలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర సభలో ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్రంలోనే తొలి పశువుల వసతి గృహం మాచర్లలో ఏర్పాటు చేయనున్నారు. హాస్టల్ నిర్మాణానికి కలెక్టర్ కృతికా శుక్లా చర్యలు చేపట్టారు. పశువుల వసతి గృహం నిర్మాణంపై సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. పశువుల సంఖ్య ఆధారంగా హాస్టల్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని మాచర్ల మునిసిపల్ కమిషనర్ డి.వేణుబాబును, హాస్టల్ నిర్మాణం కోసం స్థలం సేకరించాలని మాచర్ల తహసీల్దారు కిరణ్‌ను కలెక్టర్ ఆదేశించారు. జన నివాసాలకు దూరంగా హాస్టల్ ఉండేలా చూడాలని సూచించారు.

కేంద్రియ విద్యాలయానికి తాత్కాలిక భవనం

నరసరావుపేట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం నిర్వహణకు అన్ని వసతులతో కూడిన తాత్కాలిక భవనం అప్పగించాలని డీఈవో చంద్రకళను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. జిల్లాలో కేంద్రియ విద్యాలయం కోసం 5 నుంచి 10 ఎకరాల అనువైన స్థలం సేకరించాలన్నారు. మాచర్లలో ప్రతిపాదన దశలో ఉన్న మరో కేంద్రియ విద్యాలయానికి నీటి సరఫరా అందించే విషయంలో సహకరించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

వేగంగా కొండమోడు - పేరేచర్ల రహదారి నిర్మాణం

నరసరావుపేట టౌన్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొండమోడు - పేరేచర్ల మధ్య జాతీయ రహ దారి 167ఏజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టరు ను కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. సో మ వారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో 167 ఏజీ, 167ఏ హైవేల నిర్మాణ పనులపై ఆమె సమీక్ష నిర్వహించారు. పిడుగురాళ్ల - సత్తెనపల్లి - పేరేచర్ల రోడ్డు వెడల్పు తక్కు వగా ఉండటంతో హైదరాబాద్ వెళ్లే వాహనాల రద్దీతో ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనులు ముందుగా ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. నకరికల్లు - వాడరేవు జాతీయ రహదారి భూ సేకరణకు రైతులకు ఆమోదయోగ్యమైన ధరను నిర్ణయిస్తామన్నారు. ఈ సమావేశంలో జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే, జాతీయ రహదారుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు

పీజీఆర్ఎస్‌కు 122 ఫిర్యాదులు

నరసరావుపేట లీగల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ బి.కృష్ణారావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు తదితర సమస్యలకు సంబంధించి 122 ఫిర్యాదులు అందాయి. అర్జీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అనుమతులు లేవని గుర్తించి.. అపార్ట్‌మెంట్ కొనుగోలుకు ఇచ్చిన అడ్వాన్స్ రూ.50 వేలు తిరిగివ్వాలని కోరితే నాగేశ్వరరావు అనే వ్యక్తి బెదిరిస్తున్నట్లు నరసరావుపేటకు చెందిన పంగులూరి ప్రదీప్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. మిత్రుడు తన పేరుమీద ఫైనాన్స్‌లో ఫోన్ కొనుగోలు చేసి వాయిదాలు కట్టపోతే.. తన ఫోన్ తీసుకెళ్లిపోయారని రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామానికి చెందిన తిమ్మనపల్లి శివశంకర్ వాపోయారు. ఈ విషయమై స్నేహితుడిని ప్రశ్నిస్తే..బెదిరిస్తున్నాడని అర్జీ రూపంలో సమస్యను వివరించారు. తన స్థలాన్ని బాణావత్ కోటి నాయక్ అనే వ్యక్తి ఆక్రమించి దేవాలయం కట్టడమే కాకుండా.. అడిగిన తనను బెదిరిస్తున్నాడని ఈ విషయమై న్యాయం చేయాలంటూ.. చిలకలూరిపేటకు చెందిన ఝాన్సీ రాణి ఫిర్యాదు చేశారు. ఇలా జిల్లా వ్యాప్తంగా పలువురు తమ సమస్యలను పోలీసు అధికారులకు విన్నవించారు. పరిపాలన అదనపు ఎస్పీ జేవీ సంతోష్, క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతిలు పాల్గొన్నారు.



ఫిర్యాదు దారుడితో మాట్లాడుతున్న ఎస్పీ బి కృష్ణారావు

టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో సాంకేతిక లోపం

గంటా 42 నిమిషాల పాటు నిలిచిన విద్యుదుత్పత్తి



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

రెంటచింతల, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో సోమవారం రాత్రి సాంకేతిక లోపం తలెత్తింది. గంటా 42 నిమిషాలపాటు విద్యుదుత్పత్తికి అంతరాయం ఏర్పడింది. దీంతో ఉన్నతాధికారులు రంగప్రవేశం చేసి లోపాన్ని సరి చేశారు. రాత్రి 7.30 నుంచి 9.12 గంటలకు విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. భారీ వర్షం నేపథ్యంలో మెయిన్ కంట్రోల్ రూమ్‌కు సమీపంలోని 31.5 మెగా వోల్ట్స్ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉండే బక్ హోల్ట్ నీటితో తడిసిపోయింది. దీంతో ఆటంకం ఏర్పడి యూనిట్-1లో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఎస్ఈ కె.వెంకటరమణ, గిరిబాబు, సాయి నిరంజన్, మల్లేష్ శ్రమించి విద్యుదుత్పత్తిని పునరుద్ధరించారు. ఇక్కడ తయారైన విద్యుత్ పశర్లపాడులోని 220/132 కేవీ సబ్‌స్టేషన్‌కు సరఫరా అవుతుంది. అక్కడ నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రిడ్లకు అనుసంధానం చేస్తారు.

జ్వాలాముఖికి బంగారు నానుతాడు బహూకరణ





బంగారు నానుతాడు రశీదును ఈఓ రేఖకు అందజేస్తున్న రవిశంకర్‌శర్మ (ఇన్‌సెట్లో) నానాతాడు, నాను కోడు

అమరావతి, అక్టోబరు6 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాలచాముండికా సమేత అమరేశ్వ రాలయ ఉపాలయాల్లో ఒకటైన జ్వాలాముఖి అమ్మ వారికి అమరావతికి చెందిన భక్తుడు శంకరమంచి రవిశంకర శర్మ దంపతులు సోమవారం రూ.5లక్షల విలువైన బంగారు నానుతాడు, నానుకోడు కానుకగా సమ ర్పించారు. దేవస్థాన సహాయ కమిషనర్ రేఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సుధీర్‌శర్మ పాల్గొన్నారు.

పోటాపోటీగా రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు



రసవత్తరంగా సాగుతున్న ఎద్దుల పోటీలు

క్రోసూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బయ్యవరం గ్రామంలో ఐదు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు సోమవారం ముగింపు దశకు చేరుకున్నాయి. సీనియర్స్ విభాగంలో సాయంత్రం పోటీలు ప్రారంభమ య్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒంగోలు జాతి ఎడ్లు పది జతలు పోటీలో నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు. నిర్ణీత 25 నిమిషాల్లో ఎక్కువ అడుగులు లాగిన జతను విజేతగా ప్రకటిస్తామన్నారు. ప్రథమ బహుమతిగా రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ బైక్, తర్వాతి స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతలకు రూ.60వేలు, రూ.40వేలు, రూ.30వేలుతో పాటు షీల్డ్‌లు బహూకరించనున్నట్లు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా రాధాకృష్ణ, దుగ్గి శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి వ్యవహరించారు.

వ్యక్తిగత కక్షలతో హత్య



గుంటూరు శివ (ఫైల్‌ఫొటో)

వినుకొండటౌన్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత కక్షల నేపథ్యంలో పంట పొలానికి వెళ్లిన వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటన మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గుంటూరు శివ (37)ను పంట పొలంలోని వర్షపు నీటి పంపిణీలో జరిగిన ఘర్షణలో హత్య చేసి ఉండవచ్చని ఇన్‌చార్జి సీఐ బాలాజి అనుమానం వ్యక్తం చేశారు. స మాచారం మేరకు ఇన్‌చార్జి డీఎస్పీ హనుమంతరావు, సీఐ బాలాజి ఘటనా ప్రాం తాన్ని పరిశీలించారు. మృతుడి కుమారుడు భాను వివరాల మేరకు అనుమా నాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అతనికి మద్యం తాగాలనిపిస్తే.. ఆ రోజు ఒక బైకు మాయం

● ఏడాదిన్నరలో 50 ద్విచక్ర వాహనాలు చోరీ ● ఎట్టకేలకు దొంగను పట్టుకున్న కొత్తపేట పోలీసులు



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి

గుంటూరు, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): తాగుడికి డబ్బులు అవసర మైనప్పుడు.. అత్తారింటికి వచ్చినట్లు గుంటూరు వస్తాడు. నగరంలో ఏదో ఒకచోట పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని సరదాగా క్షణాల్లో తాళం తీసి వేసుకొని వెళ్లిపోతాడు. అది ఎంతటి ఖరీదైనదైనా.. సరే కేవలం రూ.5 వేలకు తాకట్టు పెట్టి ఆ మొత్తంతో జల్సా చేస్తాడు. ఆ డబ్బు అయిపోగానే.. మళ్లీ చోరీ రిపీటు.. ఇలా గురజాలకు చెందిన బొప్పూరి మల్లికార్జునరావు అలియాస్ పున్నారావు అలియాస్ పెద్ద ఆంజనేయులు ఏడాదిన్నరగా ఇప్పటివరకు 50 ద్విచక్ర వాహనాలు కొట్టేశాడు. వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని ఎట్టకేలకు కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ. 25 లక్షల ఖరీదైన 50 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మల్లికా ర్జునరావుతో పాటు అతని వద్ద బైకులు చేసిన గురజాలలోని బైకు మెకానిక్ రాజశేఖర్, మహేష్ అనే గొర్రెల కాపరి, సాతులూరుకు చెందిన బేల్దారు మేస్త్రి సాంబశివరావును కూడా అరెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం నగరంపాలెంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ మీడియా సమా వేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్, గుంట గ్రౌండ్స్ ఇతర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతు న్నాయని చర్యలు తీసుకోవాలని ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీ జ్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరిని ఎస్పీ ఆదేశించారు. సీఐ వీరయ్య చౌదరి నేతృత్వంలో ఎస్సై రమేష్, పోలీస్ బృందంతో ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే స్టేషన్ ప్రాంతాల వద్ద నిఘా పెట్టారు బొప్పూరి మల్లికార్జున రావు ఈ బైకు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు కనిపెట్టారు. మాయ బజార్‌లోని గౌరీ శంకర్ థియేటర్ పరిసరాల్లో దొంగిలించిన బైకులు అమ్మడానికి తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. అనారోగ్యంతో గుంటూరు జీజీహెచ్‌లో చేరి, ఇక్కడే లాడ్జిలో ఉంటూ బేల్దారు పనులు చేసుకుంటున్నట్లు నిందితుడు పోలీసు విచారణలో వెల్లడించాడు. వచ్చిన డబ్బులతో తాగుతూ ఉండేవాడి నని చెప్పాడు. ఇక పనులు చేయకుండా.. తాగడానికి అవసరమైన డబ్బుల కోసం బైక్ దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు ఒప్పుకున్నాడు. చోరీకి గురైన 13 ద్విచక్ర వాహనాల యజమానులను గుర్తించాల్సి ఉందని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన డీఎస్పీ అబ్దుల్ అజీజ్, సీఐ వీరయ్య చౌ దరిని, ఎస్సై రమేష్‌ని, క్రైమ్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

శుద్ధజలాల సరఫరాకు స్పష్టమైన ప్రణాళిక

ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ల శిక్షణలో కలెక్టర్ వినోద్‌కుమార్



జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధ జలాలు సరఫరా చేసేలా ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ప్ర ణాళిక ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ సూచించారు. జల సంరక్షణ ప్రణాళికపై స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో నాలుగు జి ల్లాల ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మూ డురోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడు తూ జలవనరుల సంరక్షణ, అభివృద్ధిలోనూ ప్రజల సహకారం ఉం డాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అ ధునాతన సాంకేతిక ప రిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపుని చ్చారు. గ్రామీణ నీటిసర ఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. ఇలాంటి శిక్షణలు వ్యక్తిత్వాన్ని మారుస్తాయని, విధుల పట్ల బాధ్యతను మరింత పెం చుతాయని అభిప్రాయపడ్డారు. ఇదే విస్తరణ శిక్షణ కేంద్రంలో తను కూడా ఐఏఎస్ అధికారిగా శిక్షణ పొందానని కలెక్టర్ తెలిపారు. జల జీవన్‌మిషన్ పనులు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జ లవనరుల సుస్థిరాభివృద్ధి, తాగునీటి నిరంతర సరఫరా లక్ష్యంతో అధి కారులు పనిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ పేర్కొన్నారు. జల సంరక్షణ ప్రణాళికలు గ్రామస్థాయిలో రూపొందిం చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పర్యవేక్షణ ఇంజనీర్ రాఘవులు, ఎస్‌ఈ అనంతరాజు, డీపీఓ ప్రభాకరరావు, శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ డి.వెంకట్రావు పాల్గొన్నారు.

నూజివీడు సీడ్స్ అధినేత వెంకట్రామయ్యకు ఘన నివాళి



నూజివీడు సీడ్స్ అధినేత మండవ వెంకట్రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): నూజివీడు సీడ్స్ అధినేత దివంగత మండవ వెంకట్రామయ్య రైతాంగానికి చేసిన సేవ లు వెలకట్టలేనివని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమ వారం పేర్కొన్నారు. నూజివీడు సీడ్స్ ద్వారా నాణ్యమైన హైబ్రీడ్ విత్త నాలను అభివృద్ధి చేసి, సరఫరా చేయడం ద్వారా ఎంతోమంది పత్తి రైతులకు మార్గదర్శకులయ్యారన్నారు. నూజివీడు మండలం తుక్కు లూరు గ్రామంలో జరిగిన వెంకట్రామయ్య దశ దినకర్మ కార్యక్ర మానికి ప్రత్తిపాటి హాజరై వెంకట్రామయ్య చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. వెంకట రామయ్య కుమారుడు ఎన్‌ఎస్‌ఎల్ గ్రూపు సంస్థల చైర్మన్ ప్రభాకరరావు, ఇతర కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. చిలకలూరిపేట ప్రాంతానికి చెందిన ప్రముఖ పత్తి వ్యాపారులు, నూలు మిల్లుల నిర్వాహకులు కందిమళ్ళ శ్రీనివాసరావు, సామినేని కోటేశ్వరరావు, గోరంట్ల పున్నయ్య చౌదరి, ఎం.లింగయ్యచౌదరి, పెరవలి కోటిరావు, లంకా రఘురామిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

సీఆర్డీఏ భవనానికి హంగులు



సీఆర్డీఏ కార్యాలయం వద్ద అధికారులతో ఏడీసీ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ పార్థసారథి

తుళ్లూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో సీఆర్డీఏ కొత్త భవనం రంగుల హంగులతో ముస్తాబవుతోంది. అమరా వతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీ పార్థసారథి ఆదేశాల మేరకు సీఆర్డీఏ భవనం ఎదుట ఆకర్షణీయ మైన, ఏడాది పొడవునా పూసే పూల మొక్కలను అధికారులు ఏర్పా టు చేయనున్నారు. వెంకటపాలెం ఏడీసీ నర్సరీలో ప్రత్యేకంగా పెంచుతున్న మొక్కలను ఇక్కడ ప్లాంటేషన్ చేస్తున్నారు. శీతల దేశాల్లో ఎక్కువగా కనిపించే టబూబియా అర్జెంషియా, అవలాండా, కాస్సియా పిస్టులా, మిల్లింగ్ టోనియా, కాస్సియా జవానికా, ఫ్లయే రియా వంటి విలువైన మొక్కలు తెలుపు, గులాబీ, పసుపు రంగుల్లో పూలు పూస్తాయి. వీటిని సీఆర్డీఏ భవనం ఎదుట, పరిసర ప్రాంతాల్లో సుమారు 300 మొక్కల ఏర్పాటుకు ఏడీసీ అధికారులు సన్నద్ధమవు తున్నారు. ఇక్కడ చేపడుతున్న పచ్చదనం అభివృద్ధి పనులకు ఏడీసీ నర్సరీ మొక్కలు కావడంతో కేవలం రూ.16 లక్షలు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. సీఆర్డీఏ పార్కింగ్, వీఐపీ పార్కింగ్, క్యారిడార్ల వెంట కనువిందు చేసేలా గ్రీన్‌లాన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

దర్యాప్తు పూర్తయితే చార్జిషీట్ వేయలేదేం?

మృతురాలే వాంగ్మూలమిచ్చినట్లు కొత్త కథ అల్లారు

విద్యార్థిని మృతి కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై హైకోర్టు అసహనం..

కోర్టు ఉత్తర్వులంటే గౌరవం లేదని ఘాటు వ్యాఖ్య

తదుపరి విచారణ ఈ నెల 10కి వాయిదా

అమరావతి, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా బుడంపా డులోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థిని మృతి ఘటనపై దర్యాప్తు పూర్తి చేసి, చార్జిషీట్ దాఖలు చేయకపోవడం పట్ల హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యార్థిని మృతి విషయంలో దాఖలైన రిట్ పెండింగ్‌లో ఉండటంతో చార్జిషీట్ వేయలేదన్న పోలీసుల వాదనను తప్పుపట్టింది. దర్యాప్తు పురోగతిపై పోలీసులు దాఖలు చేసిన అఫిడవిట్‌ను పరిశీలిస్తే, కోర్టు, భవనంపై నుంచి తాను పడిపోయినట్లు మృతురాలే వాంగ్మూలం ఇచ్చిందని అందులో పేర్కొనడాన్ని ఆక్షేపించింది. పోలీసులు కొత్త కథ అల్లారని వ్యాఖ్యానించింది. ఆస్పత్రికి తీసుకొచ్చే సమయానికే విద్యార్థిని మృతి చెందినప్పుడు.. మరణ వాంగ్మూలం నమోదు చేయడం ఏ విధంగా సాధ్యమని ప్రశ్నించింది. చార్జిషీట్ దాఖలు చేయవద్దని కోర్టు నుంచి నిషేధ ఉత్తర్వులేమీ లేవు కదా అని పోలీసులను ప్రశ్నించింది. కోర్టుల ఉత్తర్వుల పట్ల పోలీసులకు గౌరవముంటుందని తాము భావించడం లేదని వ్యాఖ్యానించింది. కోర్టులన్నా, కోర్టు సిబ్బంది అన్నా, కోర్టు ఉత్త ర్వులన్నా పోలీసులకు గౌరవం లేదని ఘాటుగా వ్యాఖ్యలు చేసింది. పోలీసులు వేసిన అఫిడవిట్‌ను పరిశీలించి వాదనలు వినిపించేందుకు పిటిషనర్‌కు వెసులుబాటు కల్పిస్తూ, తదుపరి విచారణను ఈ నెల పదోతేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. గుంటూరు జిల్లా గోపాయపాలేనికి చెందిన గర్నెపూడి శ్రావణ సంధ్య (17) అనే విద్యార్థిని బుడంపాడు సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లమో మొదటి సంవత్సరం చదువుతూ, కళాశాల హాస్టల్‌లోనే ఉంటోంది. శ్రావణ సంధ్య హాస్టల్‌లోని నాలుగో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు పడిపోయినట్టు 2017 ఫిబ్రవరి 28న వార్డెన్ నుంచి తల్లిదండ్రులకు ఫోన్ వెళ్లింది. ఈ ఘటనపై గుంటూరుజిల్లా నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తన కుమార్తెను హత్య చేశారని, పోలీసులు కేసును సక్రమంగా దర్యాప్తు చేయడం లేదని పేర్కొంటూ మృతురాలి తల్లి 2017లో హైకోర్టును ఆశ్రయిం చారు. ఈ ఘటనపై సీఐడీ లేక సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ వ్యాజ్యం ఇటీవల విచారణకు రాగా, దర్యాప్తులో పురోగతి లేకపోవడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తే యువతి ప్రమాదవశాత్తు పడిపోయిందని తెలు స్తోందని, ఆ సమయంలో అక్కడ ఎవరూ లేరని ఒకవైపు చెబుతూ, మరోవైపు ఈ ఘటనపై ప్రత్యక్ష సాక్షులు, హాస్టల్ విద్యార్థులు వాం గ్మూలాలు ఇచ్చారంటూ పరస్పర విరుద్ధ వివరాలను ఎలా వెల్లడిస్తా రంటూ ఆయన తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తును సీబీ ఐకు అప్పగించడమే సముచితమని అభిప్రాయపడ్డారు. కేసు దర్యాప్తు పురోగతిపై వాస్తవాలు పేర్కొంటూ అఫిడవిట్ వేయాలని గుంటూరు ఎస్పీని ఆదేశించారు. ఈ వ్యాజ్యం సోమవారం విచారణకు రాగా, హోంశాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది జయంతి వాదనలు విని పించారు. కేసు దర్యాప్తు ముగిసిందని, రిట్ పిటిషన్ పెండింగ్‌లో ఉందనే కారణంతో పోలీసులు తుదినివేదిక దాఖలు చేయలేదన్నారు. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా దర్యాప్తు పురోగతిపై జిల్లా ఎస్పీ అఫిడవిట్ దాఖలు చేశారన్నారు. విద్యార్థిని భవనంపై నుంచి పడిన సీసీటీవీ ఫుటేజీ, సాక్షుల వాంగ్మూలాలు, పోస్టుమార్టమ్ రిపోర్ట్‌ను అఫిడవిట్‌కు జత చేశామని తెలిపారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ...రిట్ పెండింగ్‌లో ఉందనే కారణంతో చార్జిషీట్ దాఖలు చేయలేదన్న వాదన పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

‘ఎమ్మెస్సీ యోగా’ నోటిఫికేషన్ విడుదల

ఏఎన్‌యూ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వ్యాయామ కళాశాలలో ఏడాది జీపీ డిప్లమో ఇన్ యోగా ఫర్ హ్యూమన్ ఎక్స లెన్స్, రెండేళ్ల ఎమ్మెస్సీ ఇన్ యోగా ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్, యోగా లేటరల్ ఎంట్రీ కోర్సులలో మంగళవారం నుంచి ఈ నెల 20 వరకు ప్రవేశాలు జరుగు తాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పాల్‌కుమార్ సోమవారం తెలిపారు. ప్రవేశాలు తమ కార్యాలయంలో జరుగుతాయని పేర్కొన్నారు. ఎంఎస్సీ యోగా కోర్సులో ప్రవేశానికి డిగ్రీ ఉత్తీర్ణత, ఎమ్మెస్సీ యోగ లేటరల్ ఎంట్రీ కోర్సుకి ఏఎన్‌యూ పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్స్ పూర్తిచేసి ఉండాలని తెలిపారు. పీజీ ప్రవేశాల కార్యాలయం భర్తీ చేసిన అనంతరం.. మిగిలిన సీట్లకు మాత్రమే తాము ప్రవేశాలు కేటాయిస్తామని పేర్కొన్నారు.

యడ్లపాడు ఏఈఎల్‌సీ హైస్కూల్

గుర్తింపు పునరుద్ధరించండి

● 12ఎకరాల భూమి కొట్టేసే ప్రయత్నాలను అడ్డుకోండి



ఆర్‌జేడీకి వినతి పత్రం అందిస్తున్న ఏఈఎల్‌సీ ప్రతినిధులు

గుంటూరు, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): సుమారు 70 ఏళ్ల చరిత్ర కలిగిన యడ్లపాడు లూథరన్ హైస్కూల్ గుర్తింపును పునరుద్ధరించాలని ఏఈఎల్‌సీ ప్రతినిధులు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రతినిధులు ఏఈఎల్‌సీ కంట్రోలర్ కార్యదర్శి జేసు రత్నకుమార్, పరిపాలనా అధికారి జోసఫ్ పీఎస్ మాట్లాడుతూ యడ్లపాడులో లూథరన్ సంఘ విద్యాలయం అభివృద్ధికి కేటాయించిన 12 ఎకరాల భూమిని కొట్టేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే.. లూథరన్ హైస్కూల్‌కు కొంచెం దూరంలోనే.. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్దేశపూర్వకంగా జడ్పీ ఉన్నత పాఠశాలను నిర్మించారన్నారు. ఈ స్కూల్ నుంచి పిల్లలను పక్క స్కూల్‌కి తరలించారని, దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరానికి అధికారులు గుర్తింపు నిరాకరించారని వివరించారు. స్కూల్ ఆస్తిపై కన్ను వేసిన వారిని వెంటబెట్టుకుని డిప్యూటి జిల్లా విద్యాధికారి స్కూల్ రికార్డులు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రెవ. బాబురావు, రేవ.శ్యాం సంపత్, రేవ. ఇసుకపాటి శ్యాం, రేవ సతీష్, కార్పొరేటర్ రాజాలత, ట్రినిటీ పారిష్, నార్త్, ఈస్ట్ , వెస్ట్ పారిష్ ప్రతినిధులున్నారు.

బైకును ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి

తెనాలి అర్బన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళ్తున్న ముగ్గురిని వెనుక నుంచి లారీ ఢీకొనడంతో.. ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. వైకుంఠపురం - జగ్గ డిగుంటపాలెం వంతెనల మ ధ్య సోమవారం ఈ ప్రమాదం చోటుచేసు కుంది. గార్మి పండ గకు తెనాలి వచ్చి.. స్వగ్రామం అప్పికట్లకు ముగ్గురూ వెళ్తున్నారు. ఈ ఘటనలో షేక్ నాయబ్ రసూల్ అనే వ్యక్తి అ క్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన గౌస్‌బా షా, మరొక బాలుడిని ప్రభు త్వ వైద్యశాలలో చేర్పి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కే సు నమోదు చేసి, దర్యాప్తు చే స్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	133, 142, 153
చికెన్ విత్ స్కిన్(కిలో)	254.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	264.00

27,562 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 29,714 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 27,562 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 6,273 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9800	12000
334	10500	14200	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	14300	334	10500	14300
273	---	---	నెంబరు. 5	10000	14000
341	10000	14600	273	---	---
4884	---	---	341	10000	15000
సూపర్ 10	---	---	4884	---	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14800	తేజ	10000	14800
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	15200
బ్యాడిగి	10000	15000	దేవనూరు డీలక్స్	10500	14200
దేవనూరు డీలక్స్	10000	14000	తాలుకాయలు	5000	7000

8న సెపక్ తక్రా జట్ల ఎంపిక

సత్తెనపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ మండలంలోని నందిగామ జిల్లా పరిపరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ బాల బాలికల జట్ల ఎంపికలు జరుగుతాయని జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్, పీ శివ రామకృష్ణలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు జనవరి 1, 2007 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 11, 12 తేదీల్లో ప్రకాశం జిల్లా చీరాలలో జరిగే రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

సంక్షిప్తం...

● కారంపూడి : జాతీయ ఉపాధిహామీ పథకం కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈకేవైసీ పీ తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి అన్నారు. మండల కేంద్రమైన కారంపూడి, మండలంలోని లక్ష్మీపురంలలో ఆదివారం ఈకేవైసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకోకుంటే కార్డు రద్దయ్యే అవకాశం ఉందన్నారు. ఈకేవైసీకి రెండు రోజులు మాత్రమే గడువుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కట్టా నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

● దుర్గి : విజయవాడ ధర్నా చౌక్ వద్ద మంగళవారం నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య (ఫ్యాప్టో) నేతలు కోరారు. సోమవారం దుర్గి జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జీసీహెచ్ అనంతరామయ్య, ఏ శ్రీనివాసరావు, అబ్దుల్ రహీం, ఎర్రం ఏడుకొండలు, దుర్గా ప్రసాద్, బూసాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

● బెల్లంకొండ : బెల్లంకొండ మండలం కందిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సింకా గంగయ్య మృతి పార్టీకే తీరని లోటు అని మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నల్లమేకల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కందిపాడు గ్రామంలో గల గంగయ్య గృహంలో మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● క్రోసూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం సెమిస్టర్ - 2 పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంఈవోలు జీ కృష్ణ, ఎం గణేష్‌లు వివిధ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పుస్తకాలు అందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రంలో సిద్దంగా ఉన్న పుస్తకాలను తీసుకు వెళ్లాలని సూచించారు కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జీ సదాశివరెడ్డి, బాజీ, నరుద్దీన్, ముసలారెడ్డి, కిరణ్, సుబ్బారావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు, షేక్ సత్తార్, షేక్ సుభానీ, రాంబాబు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

● క్రోసూరు : క్రోసూరు పీహెచ్‌సీలో ఆరోగ్య విస్తరణ అధికారిగా పని చేస్తున్న శిఖా శ్యామ్‌సన్ మూడున్నర దశాబ్దాల ఉద్యోగ సర్వీస్‌ను పూర్తి చేసుకున్న సందర్భంగా సహచర ఉద్యోగులు సోమవారం ఆయనను పూల దండలతోను, శాలువాలతోను, జ్ఞాపికలతోను సన్మానించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

● దాచేపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా, డెంగీ పరీక్షలు చేయాలని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ తెలిపారు. సోమవారం దాచేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్ర మంలో ఎంపీహెచ్ఈవో పట్టాభి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మయ్య, సరస్వతి, లలితకుమారి ఉన్నారు.

● దాచేపల్లి : విద్యుత్ శాఖ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఛలో విజయవాడ సభను జయప్రదం చేయాలని మాచర్ల డివిజన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం బాలకృష్ణ పిలుపునిచ్చారు. దాచేపల్లిలోని రెవెన్యూ కార్యాలయం, సెక్షన్ కార్యాలయం వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ జేఏసీ నాయకులు కోటేశ్వరరావు, రామిరెడ్డి, జిలానీ, నాగుల్ మీరా, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య వారోత్సవాలు ప్రారంభం

నకరికల్లు : నకరికల్లులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం అంతర్జాతీయ మానసిక ఆరోగ్య వారోత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు పౌష్టికాహార పదార్థాలు, ఉడికించని పౌష్టికాహార పదార్థాల గురించి మానసిక ఆరోగ్య కౌన్సిలర్ శాంతి వర్ధన్ తెలిపారు. విద్యార్థులతో చార్టుల్లో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కొండవీటి లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం పనితీరుపై పరిశీలన

అమరావతి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని లేమల్లె గ్రామంలో పర్యటిస్తున్న స్వచ్ఛరథం పనితీరును రాష్ట్ర కమిషనర్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ తోట చందన పరిశీలించారు. గ్రామస్థుల నుంచి పొడి వ్యర్థాలను సేకరించి వాటికి ప్రత్యామ్నాయంగా అందజేస్తున్న నిత్యావసర సరుకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టి.పార్వతీ, పంచాయతీ కార్యదర్శి బి.రమేష్‌బాబు పాల్గొన్నారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులను చందన ఆదేశించారు.

టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మృతి

సత్తెనపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ బాబు నాయక్(60) సోమవారం మృతి చెందారు. ఆయన మూడు రోజులుగా అనారోగ్యానికి గురై గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పల్నాడులో భారీ వర్షం

● స్తంభించిన జనజీవనం
● పల్లపు ప్రాంతాలు జలమయం


ఉధృతంగా ప్రవహిస్తున్న చంద్రవంక నది

మాచర్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రి 10 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడి వర్షం పడింది. పిడుగుల ధాటికి మాచర్ల పురపాలక సంఘ ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైంది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఎగువ ప్రాంతం నుంచి చంద్రవంక నదికి భారీగా వర్షపునీరు చేరడంతో ఉధృతంగా ప్రవహిస్తోంది. జమ్మలమడక రోడ్డు, ఆజాద్‌నగర్, నెహ్రూనగర్ చప్టాల పైనుంచి ప్రమాదకరస్థాయిలో వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు.

● సత్తెనపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : సత్తెనపల్లి పట్టణంలో సోమవారం రాత్రి 8 గంటల నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగు నీరు రోడ్డు పై ప్రవహించింది. వాహనదారులు, పాదచారులు, చిరు వ్యాపారులు వర్షంతో ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పగలు ఎండలు మండి పోగా రాత్రి భారీ వర్షం కురవటం విశేషం. పట్టణంలోని కోర్టు ఏరియా, తాలూకా సెంటర్, ఐదు లాంతర్ల సెంటర్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగు నీరు భారీ ఎత్తున రోడ్డు పై ప్రవహించాయి.

● పిడుగురాళ్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : పిడుగురాళ్లలో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులు, గాలితో కూడిన వర్షం కురిసింది. దీంతో వాహనదారులు, పాదచారులు, చిరు వ్యాపారులు వర్షంతో ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరు, మురుగు నీరు రోడ్డు పై ప్రవహించింది. వాహనదారులు, పాదచారులు, చిరు వ్యాపారులు వర్షంతో ఇబ్బందులు పడ్డారు.

● దాచేపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : దాచేపల్లిలో సోమవారం రాత్రి గంట పాటు ఉరుములు, మెరుపులు, గాలితో కూడిన వర్షం గంట పాటు కురిసింది. సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు వాన కురవటంతో జన జీవనం స్తంభించి పోయింది. దీనికి తోడుగా కరెంటుకు కూడా అంతరాయం కలిగింది. రాష్ట్ర రహదారి పై నీరు కాలువలా ప్రవహించాయి. నడికూడి వ్యవసాయ మార్కెట్ వద్ద వర్షపు నీరు రాష్ట్ర రహదారిపై నుంచి మోకాళ్ళ లోతు నిలబడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పంట పొలాలు దెబ్బతింటాయన్న ఆందోళన పడుతున్న రైతులకు రాత్రి కురిసిన వర్షం రైతులను మరింత భయాందోళనలకు గురి చేసింది.


సత్తెనపల్లి పట్టణంలో కురుస్తున్న భారీ వర్షం

వడ్డే ఓబన్నకు ఘన నివాళి


ఓబన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దుర్గారావు తదితరులు

మాచర్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో సోమవారం వడ్డే ఓబన్న వర్థంతిని ఘనంగా నిర్వహించారు. వేంకటేశ్వర థియేటర్ సెంటర్లోని ఓబన్న విగ్రహానికి వడ్డెర సంఘ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యాన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొమెర అనంతరాములు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, మంజుల వెంకటేశ్వర్లు, కొమెర శ్రీను, శివ, ఉప్పుతోళ్ల దుర్గారావు, బత్తుల కుమార్, ఉప్పుతోళ్ల అంజి, దేరంగుల దానరయ్య, వేముల బాలస్వామి, ఓర్సు నీలంరాజు, బత్తుల దుర్గారావు, తమ్మిశెట్టి ఏడుకొండలు, బత్తుల నీలం రాజు, చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ళ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణ వడ్డెర సంఘం అధ్యక్షుడు దేవళ్ళ రాంబాబు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణ టీడీపీ కార్యాలయంలో ఆయన వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డు చైర్మన్ తురక వీరాస్వామి, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు కనిగిరి శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, జీడీసీసీ మాజీ చైర్మన్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అమీర్ అలీ, జనసేన పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షుడు వేముల ఆంజనేయులు, అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వల్లెపు రామకృష్ణ, బత్తుల శ్రీనివాసరావు, కుంచపు శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న హెచ్‌ఎం వెంకట రమణ

పెదకూరపాడు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాణి వెంకట రమణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. కేవీఆర్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ గుంటూరు వారు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో హెచ్‌ఎం వెంకట రమణకు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను బలోపేతం చేయటం, ఉత్తమ పౌరులను సమాజానికి అందించటం, విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయటంలో వెంకట రమణ అవార్డుకు ఎంపికైనట్టు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంఎల్‌సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఈ సందర్భంగా అంవెంకట రమణ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తన పై మరింత బాధ్యతను పెంచిందన్నారు.



హెచ్‌ఎం వెంకట రమణను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

నాలుగు స్వచ్ఛ ఆంధ్రా అవార్డులు

సత్తెనపల్లి రూరల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మొదటి సారిగా ప్రకటించిన స్వచ్ఛాంధ్ర అవార్డులు 2025లో మండలానికి నాలుగు అవార్డులు దక్కినట్టు ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. జిల్లాలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు, సంస్థలు, అవార్డులు దక్కించుకోగా వాటిలో నాలుగు పురస్కారాలు సత్తెనపల్లి మండలానికి లభించాయి. స్వచ్ఛ గ్రామ పంచాయతీల విభాగంలో భట్లూరు, గుడిపూడి, నందిగామ గ్రామాలు పురస్కారాలు గెలుచుకోగా ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ విభాగంలో నందిగామలో పని చేస్తున్న హరిత రాయబారి గరికపాటి మరియమ్మ పురస్కారాన్ని గెలుచుకున్నట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ మేరకు నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచ్ ఈదర రామారావు, తౌరటి తిరుపతయ్య, బలిజేపల్లి రమాదేవిలు, పంచాయతీ కార్యదర్శులు చలంచర్ల శ్రీనివాసరావు, చిలువూరి కృష్ణ ప్రసాదు, కుంభా వెంకటేశ్వర్లు పురస్కారాలు అందుకోగా హరిత రాయబారిని గరికపాటి మరియమ్మ కూడా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. పురస్కారాలు అందుకున్న వారిని ఎంపీడీవోతో పాటు డిప్యూటీ ఎంపీడీవో రెహ్మాన్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు అభినందించారు.

దాచేపల్లి నగర పంచాయతీలో స్వచ్ఛ అవార్డులు

దాచేపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో దాచేపల్లి నగర పంచాయతీలో స్వీపర్‌గా పని చేస్తున్న అక్కినపల్లి నాగేశ్వరరావు ఉత్తమ స్వచ్ఛత వారియర్స్, మహిళా సమాఖ్య ఝాన్సీ లక్ష్మికి ఎస్ఎల్ఎఫ్ ఉత్తమ స్వచ్ఛత అవార్డును నరసరావుపేట కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు ప్రధాన కార్యక్రమంలో దాచేపల్లి కమిషనర్ జీ వెంకటేశ్వర్లు, మెప్మా పీఎంసీ సయ్యద్ పెద జానీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సీహెచ్ విజయలక్ష్మి, షేక్ జిలానీ, ఆపరేటర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నరసింగపాడుకు స్వచ్ఛాంధ్ర గ్రామ పంచాయతీ అవార్డు



అవార్డును అందుకుంటున్న నరసింగపాడు పీఎస్ అప్పారావు, సర్పంచ్ రామ కోటమ్మ

నకరికల్లు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో స్వచ్ఛాంధ్ర గ్రామ పంచాయతీల ఎంపికకు నకరికల్లు మండలం నరసింగపాడు గ్రామ పంచాయతీ ఎంపికైంది. సోమవారం నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు చేతుల మీదుగా నరసింగపాడు పంచాయతీ కార్యదర్శి కొమ్మవరపు అప్పారావు, సర్పంచ్ సంగు రామ కోటమ్మలు అవార్డును అందుకున్నారు. స్వచ్ఛతను పాటించటంపై అవార్డును సాధించినందుకు నరసింగపాడు సర్పంచ్, పీఎస్, సిబ్బందిని అధికారులు అభినందించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో లో వోల్టేజీ సమస్య పరిష్కారం

● రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే


విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

బెల్లంకొండ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నిర్మించటం వల్ల లోవోల్టేజీ సమస్య పరిష్కారమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ అన్నారు. బెల్లంకొండ జెండా చెట్టు వద్ద నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ బెల్లంకొండలో లోవోల్టేజీ సమస్య అధికంగా ఉండటంతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి తీసుకువెళ్లటంతో నూతన టెక్నాలజీతో ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటం వల్ల గ్రామంలో లో వోల్టేజీ సమస్య పరిష్కారమైందన్నారు. సమస్య పరిష్కారమవటంతో గ్రామ ప్రజలు టీడీపీ నాయకులకు, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, విద్యుత్ ఏఈ విజయ కుమార్, లైన్‌మన్ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పీఎస్‌కే రసూల్, ఎన్.పిచ్చయ్య, వైస్ సర్పంచ్ కొండవీటి రజాక్, డీలర్ సుభానీ, వెంకటేష్, అహమ్మద్, సలాం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు, రేపు నకరికల్లులో స్కూల్ గేమ్స్ ఆటల పోటీలు

నకరికల్లు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : స్థానిక వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 7, 8 తేదీలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్, సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్టు హెచ్‌ఎం జాలాది శ్రీనివాసరావు తెలిపారు. అండర్-14, 17 బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 7న ఖోఖో, వాలీబాల్, చెస్, యోగా, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తారన్నారు. 8న కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని ఫిజికల్ డైరెక్టర్, మండల కో-ఆర్డినేటర్ జీ ఝాన్సీరాణి తెలిపారు. టోర్నమెంట్‌కు, సెలక్షన్స్‌కు వచ్చే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు. వివరాలకు 9949533234ను సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పిడుగురాళ్ళ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 11కేవీ లైన్‌ల మరమ్మత్తుల నిమిత్తం దృష్ట్యా మహావీర్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీ, టిడ్కో ఇళ్ళ వరకు ఉదయం మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ బీ పోతురాజు సోమవారం తెలిపారు. వినియోగ దారులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

● నకరికల్లు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : అత్యవసర మరమ్మతుల కారణంగా కుంకలగుంట వినియోగదారులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించి మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు విద్యుత్ ఏఈఈ జీ సుచరిత తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ఫార్మెట్‌ను సక్రమంగా నిర్వహించాలి

● డాక్టర్ డీ హనుమ కుమార్


కుంకలగుంటలో మాట్లాడుతున్న డాక్టర్ హనుమ కుమార్

నకరికల్లు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ఫార్మెట్‌ను సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ అధికారి డాక్టర్ డీ.హనుమ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఆయన మండలంలోని కుంకలగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. హెల్త్ మేనేజిమెంట్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్ గురించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచనలు జారీ చేశారు. హాస్పటల్ సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ చల్లా వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం.హృజశ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారి కొంపల వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు

● ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి


కూరగాయల పంటలను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి

నకరికల్లు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా సేంద్రీయ ఎరువులతో మంచి దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి తెలిపారు. తురకపాలెంలోని కోళ్ళ శ్రీనివాసరావు కూరగాయల సాగును ఆమె పరిశీలించారు. కూరగాయల సాగులో అంతర్ పంటలను సాగు చేయటం ద్వారా రైతులు ఆర్థికంగా పురోగతి సాధించవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు పీజీఎస్ సర్టిఫికెట్లు ఇస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయ ం రైతులు పాటించటం వల్ల తమ ఆరోగ్యాన్ని, భూముల ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, రైతులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు భూసార పరీక్షల పై అవగాహన

నకరికల్లు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : భూసార పరీక్షల ద్వారా నేలలో అవసరమైన ఎరువులను వినియోగించుకోవటానికి ఉపయోగ పడతాయని భూసార పరీక్షల అధికారి యోహాన్ తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల లాభాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే వేళాంగిని మేరి, ఏవో కే దేవదాసు, కే శ్యామల, ఎం అరుణ, ఎం రూతు, పీ పవన్ కుమార్, పీ విజయ దుర్గ పాల్గొన్నారు.


23వ వార్డులో మెటల్ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణాలు, గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 19వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా సమస్యగా మిగిలిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పై కల్వర్టును రూ.25 లక్షలతో నిర్మించగా ఆయన సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తరువాత మళ్ళీ పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. నరసరావుపేట రోడ్డులో రూ.40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మెటల్ రోడ్డును కూడా కన్నా ప్రారంభించారు. ఆయన వెంట టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, దరువూరి నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, చౌట శ్రీనివాసరావు, కమిషనర్ ఆనంద్ కుమార్, నూర్ బాషా జాన్‌బాబు, రాంబో బుడే, మారెళ్ళ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్న గురజాల ఆర్డీవో



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న ఆర్డీవో మురళీకృష్ణ

పిడుగురాళ్ళ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ కృతికా శుక్లా నుంచి స్వచ్ఛఆంధ్రా అవార్డును ఆర్డీవో వి.మురళీకృష్ణ అందుకున్నారు. నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు తదితరులు ఉన్నారు.



అవార్డు స్వీకరిస్తున్న క్రోసూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మేరీ సూజన్

● క్రోసూరు : క్రోసూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మేరీ సూజన్ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, డీఈవో చంద్రకళ, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా సోమవారం స్వచ్ఛాంధ్ర అవార్డు స్వీకరించారు. జిల్లా స్థాయిలో క్రోసూరు మోడల్ స్కూల్ స్వచ్ఛాంధ్ర అవార్డుకు ఎంపికైన విషయం విదితమే.


అవార్డు అందుకుంటున్న అచ్చంపేట గ్రామ సర్పంచ్ ఎస్‌కే జానీ

● అచ్చంపేట : స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా పారిశుధ్యంలో జిల్లాలో మొదటి ఉత్తమ పంచాయతీగా అచ్చంపేట ఎంపికైంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట గ్రామ సర్పంచ్ ఎస్‌కే జానీ, గ్రామ కార్యదర్శి పంతులు నాయక్ సోమవారం కలెక్టర్ కృతికా శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నరసరావుపేటలో టౌన్‌హాల్‌లో జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర 2025 అవార్డుల ప్రధానోత్సవం జరిగింది.

● మాచవరం : మండలం లోని మోర్జంపాడు గ్రామానికి చెందిన కుంబా అద్దెయ్య సచి వాలయ పారిశుధ్య కార్మికుడు జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛాం ధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ కృతిక శుక్ల, నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు అద్దెయ్య ప్రశంసా పత్రం అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి

● పెదకూరపాడు : మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే స్వచ్ఛాంధ్ర పురస్కారానికి ఎంపికైనట్టు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నరసరావుపేట టౌన్ హాల్‌లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ తదితరులు ఈ అవార్డును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డికి అందించారు.


కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న డాక్టర్ జైనాబ్ జహాన్

● అమరావతి : నరసరావుపేటలో జరిగిన స్వచ్ఛ అంధ్ర పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో అమరావతి ఆయుష్ వైద్యశాల జిల్లా స్థాయిలో స్వచ్ఛ పురస్కారానికి ఎంపిక కాగా పురస్కారాన్ని వైద్యశాల అధికారిణి డాక్టర్ జైనాబ్ జహాన్ సోమవారం కలెక్టర్ కృతికా శుక్లా చేతులమీదుగా అందుకున్నారు. వైద్యశాలలో పరిశుభ్రత, పచ్చదనం, వ్యర్థపదార్థాల రిసైక్లింగ్‌కు సంబంధించి పురస్కారం అందుకున్నారు. స్వచ్ఛ పురస్కారం అందుకోవడంపై స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభినందనలు తెలిపారు.

చేనేత రంగ పరిరక్షణకు సమగ్ర విధానాన్ని ప్రకటించాలి

● మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

సత్తెనపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు సమగ్ర విధానాన్ని ప్రకటించాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. పుతుంబాక భవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహా సభలు జరిగాయి. సభల్లో పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతలను విస్మరించి పెట్టుబడి దారులకు పెద్ద పీట వేస్తున్నాయన్నారు. చేనేత పై జీరో జీఎస్టీని ప్రకటించాలన్నారు. మహా సభల్లో చేనేత సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టా శివ దుర్గారావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు తదితరులు ప్రసంగించారు. చేనేత కార్మికులతో సత్తెనపల్లిలో భారీ ప్రదర్శన నిర్వహించారు. చేనేత కార్మిక సంఘం జెండాను సీనియర్ నాయకులు అనంత పిచ్చయ్య ఆవిష్కరించారు. మహా సభల్లో వివిధ తీర్మానాలను ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో కే.రాజు, ఎం భాస్కరయ్య, డీ.రామారావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

● సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలోని పుతుంబాక భవన్‌లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ మహా సభల సందర్భంగా సోమవారం చేనేత కార్మికుడు, సమాజ సేవకుడు గ్రంధి వీరాస్వామిని సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్‌సీ కేఎస్ లక్ష్మణరావు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కట్టా శివ దుర్గారావు, ఎం బసవయ్య, ఏ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో వ్యవసాయ రంగంలో కొత్త విప్లవం

సీఎం చంద్రబాబు మానస పుత్రిక అయిన క్వాంటం కంప్యూటర్ ద్వారా అందుబాటులోకి రాబోతున్న అత్యాధునిక కృత్రిమ మేధతో వ్యవసాయ రంగంలో కొత్త విప్లవం వస్తుందని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ పీవీ సత్యనారాయణ అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కృత్రిమ మేధస్సుతోనే వ్యవసాయాన్ని లాభాల బాట పట్టించే అవకాశం ఉన్నప్పటికీ క్వాంటం కంప్యూటింగ్ ద్వారా మరిన్ని అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఒక సమస్యకు అనేక పరిష్కారాలు చూపే క్వాంటం కంప్యూటింగ్ ద్వారా నేల సామర్థ్యం అంచనా వేయటంతో పాటు, పంటల ఆరోగ్య విశ్లేషణ, మార్కెటింగ్ అవకాశాలు మెరుగు పర్చుకోవటం వంటివి రైతులకు లాభాలు తెచ్చిపెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కృత్రిమ మేధస్సు-వ్యవసాయం అనే అంశంపై డాక్టర్ పీవీ సత్యనారాయణ సోమవారం 'ఆంధ్రజ్యోతి' తో ప్రత్యేకంగా మాట్లాడారు.

● రోబోటిక్స్, యంత్రీకరణ

కృత్రిమ మేధస్సు ఆధారిత రోబోట్లు పండ్లు, కూరగాయలు వంటి పంటలను పక్వత ఆధారంగా గుర్తించి స్వయంచాలకంగా కోయగలవు. ఇది కూలీల కొరతను అధిగమించడంలో సహాయపడుతుంది. కంప్యూటర్ విజన్‌తో పనిచేసే రోబోట్లు పంట మొక్కలను నాశనం చేయకుండా కలుపు మొక్కలను మాత్రమే గుర్తించి తొలగిస్తాయి, వాటి ఉధృతిని బట్టి కలుపు నియంత్రణ మందులను పిచికారి చేస్తాయి.

● ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

భారతదేశంలో, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల కోసం, ప్రభుత్వం కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవసాయ పథకాలను అందిస్తోంది. అయితే చిన్న రైతులకు కృత్రిమ మేధస్సు సాంకేతికతల గురించి అవగాహన కల్పించడం, శిక్షణ ఇవ్వడం, వారికి ఈ సాంకేతికత అందుబాటులో ఉండేలా చూడటం, ఖర్చును తగ్గించడం, సులభంగా వాడే పరిష్కారాలు అభివృద్ధి చేయడం అవసరం. విశ్వసనీయమైన డేటా సేకరణ, పంపిణీ ముఖ్యం. గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ అనుసంధానం, విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని పీవీ సత్యనారాయణ సూచించారు.



- ● తెలిగ్గా పంట ఆరోగ్య విశ్లేషణ, నేల సామర్థ్యం పరీక్షలు
- ● వాతావరణం అంచనాతో పంట నష్టం తగ్గింపు
- ● ఎన్జీ రంగా రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ సత్యనారాయణ

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

కృత్రిమ మేధస్సు ఆధారిత డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాల ద్వారా పెద్ద వ్యవసాయ క్షేత్రాలను శీఘ్రంగా నిశితంగా పరిశీలించవచ్చు. అల్గారిథమ్‌లో ఈ చిత్రాలను విశ్లేషించి కలుపు మొక్కలు, పోషక లోపాలు, నీటి ఒత్తిడి, తెగుళ్ల, కీటక దాడులను ముందుగా గుర్తించి పంట ఎదుగుదలను, దిగుబడి సామర్థ్యాన్ని అంచనా వేయవచ్చు. రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌లలో పంట ఆకులను ఫోటో తీసి మొబైల్‌లోని కృత్రిమ మేధస్సు యాప్‌కు అందించినట్లయితే, ఆ యాప్ తెగుళ్ల, పోషక లోపాలను తక్షణమే గుర్తించి పరిష్కారాలు సూచిస్తుంది. నేలలో అమర్చిన తేమ, ఉష్ణోగ్రత సెన్సార్లు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికత ద్వారా నేల తేమ స్థాయిని, వాతావరణ పరిస్థితులను అంచనా వేసి మొక్కలకు ఎప్పుడు, ఎంతమేర నీరివ్వాలో నిర్ణయిస్తాయి. నేలకు అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు ఎంత మోతాదులో ఉపయోగించాలో సూచనలిస్తుంది. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ తో అనుసంధానించిన ట్రాక్టర్లు, దుక్కి యంత్రాలు, విత్తనాలు నాటే యంత్రాలు స్వయంచాలకంగా పనిచేసి కూలీల ఖర్చును తగ్గిస్తాయి.

● తెగుళ్ళు, కీటకాల నిర్వహణకు, మార్కెట్ వ్యూహాలకు

కృత్రిమ మేధస్సు అల్గారిథమ్లు చారిత్రక డేటా, వాతావరణ పరిస్థితులు, పంట దశలు, ఫీల్డ్ సెన్సార్ డేటాను విశ్లేషించి తెగుళ్ల, కీటక దాడుల ప్రమాదాన్ని ముందుగా అంచనా వేయగలవు. గుర్తించిన ప్రాంతాలకు మాత్రమే సరైన క్రిమి సంహారకాలను పిచికారీ చేయడానికి కృత్రిమ మేధస్సు డ్రోన్లు, స్మార్ట్ స్ప్రేయర్లను ఉపయోగించవచ్చు. అలాగే రైతులు మార్కెట్ వ్యూహాలు, నిల్వ నిర్వహణ ప్రణాళికలో సహాయపడుతుంది. మార్కెట్ ధోరణి, గిరాకీ, సరఫరా సమాచారం, రవాణా ఖర్చులు, గత ధరలను విశ్లేషణ చేసి భవిష్యత్ ధరలను అంచనా వేయగలదు. ఇది రైతులు తమ ఉత్పత్తులను సరైన సమయంలో, మంచి ధరకు అమ్ముకోవడానికి సహాయపడుతుంది. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థను మెరుగు పరచి నష్టాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా పంట పండిన తర్వాత దాని నాణ్యతను స్వయంచాలకంగా పరిశీలించి వర్గీకరిస్తుంది. గిరాకీ ఆధారంగా, అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా పంటల సాగుచేయటానికి, నాణ్యతా ప్రమాణాలను పాటించి ఎగుమతులను పెంచుకోవడానికి కూడా కృత్రిమ మేధస్సు ఉపయోగపడుతుంది. అలాగే వాతావరణ డేటాను విశ్లేషించి, వాతావరణ పరిస్థితులను కచ్చితంగా అంచనా వేస్తుంది. కరువు, వరదలు, తుపానులు వంటి విపత్తుల ప్రమాదాన్ని ముందస్తుగా అంచనా వేసి రైతులు నష్టాన్ని తగ్గించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది.

మిర్చియార్డులో భారీఎత్తున అభివృద్ధి పనులు

- ● రూ. 3.20 కోట్లతో మార్కెటింగ్ శాఖకు ప్రతిపాదన
- ● రాబోయే సీజన్‌లోపు పూర్తి చేయాలని లక్ష్యం

గుంటూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆసియా ఖండంలోనే ఖ్యాతి గాంచిన మిర్చియార్డులో రైతులు, వ్యాపారస్థులు, హమాలీల సౌకర్యార్థం భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు అధికార యంత్రాంగం నిర్ణయించింది. మరో రెండు, మూడు నెలల్లో మిర్చి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పది పనుల అంచనాలను మార్కెటింగ్‌శాఖ అధికారులు కమిషనర్‌కు నివేదించారు. ఇటీవలి కాలంలో ఎప్పుడూ లేని విధంగా దాదాపుగా రూ. 3.20 కోట్ల పనులను చేపట్టబోతున్నారు. వీటికి పరిపాలన అనుమతి రాగానే సాంకేతిక అనుమతులు తీసుకొని సాధ్యమైనంత త్వరగా పనులు చేపట్టి పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించుకొన్నారు.

వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో మిర్చియార్డులో పెద్దగా అభివృద్ధి పనులు జరగలేదు. దీంతో డ్రైనేజీ సమస్యలు పెరిగిపోయాయి. పైపులైన్ల లీకులు వంటివి తరచుగా జరుగుతున్నాయి. టాయ్‌లెట్స్ శిథిలావస్థకు చేరుకున్నాయి. రైతులు విశ్రాంతి తీసుకొనే రెస్టుహౌస్ లోనూ సరిగా సదుపాయాలు ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఏదైనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే ప్రతిస్పందించేందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో లేదు. వీటన్నింటికి సంబంధించి మిర్చియార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎ.చంద్రిక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చేత అధ్యయనం చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు.



మిర్చియార్డు

ప్రతిపాదనలు ఇలా...

- ● రూ. 33 లక్షలతో ర్యాంపులను సరి చేయడం, కల్వర్టులపై మ్యాన్ హోల్స్ ఏర్పాటు, 2, 3 గేట్ల వద్ద బెల్‌మౌత్‌ల ఏర్పాటుకు ప్రతిపాదన.
- ● ప్రస్తుతం ఉన్న డ్రెయిన్లపై ప్రీకాస్టు బ్లాకుల ఏర్పాటుకు రూ 28 లక్షలతో పనుల ప్రతిపాదన.
- ● రూ. 22.50 లక్షలతో సూపర్‌వైజర్ల హాల్‌లో వర్కుస్టేషన్ల ఏర్పాటు.
- ● పాత మిర్చియార్డులో ఉన్న అతిథిగృహం మరమ్మతులనురూ.21 లక్షలతో ప్రతిపాదన.
- ● వేస్టువాటర్ పైపులైనుని అన్ని టాయ్‌లెట్స్, యూరినల్ బ్లాకులకు విస్తరించేందుకు రూ. 37 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా.
- ● ఫైర్ ఫైటింగ్ పరికరాల రిపేర్లు, గ్రిల్స్ ఎత్తు పెంచడం, రెండు మోటార్లను లింకు చేసేందుకు రూ.20లక్షలతో పనులకు ప్రతిపాదన.
- ● 6, 7 గేట్ల వద్ద సీసీ డ్రెయిన్ల విస్తరణ, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ. 29.80 లక్షలతో ప్రతిపాదన.
- ● రైతు విశ్రాంతి గది నుంచి ఉచిత భోజన శాల వరకు ప్రహరీ గోడ నిర్మాణానికి రూ. 14.50 లక్షల ఖర్చవుతుందని అంచనా.
- ● వాటర్ ట్యాంకు ఏరియా చదును చేయడం, జనరేటర్ రూం వద్ద పార్కింగ్ టైల్స్ ఏర్పాటుకు రూ. 12.30 లక్షలతో పనులకు ప్రతిపాదన.
- ● టీటీపీసీ భవనం రిపేర్లు, నిర్వహణకు రూ. 1.02 కోట్ల ఖర్చవుతుందని అంచనా.

రైతు ప్రయోజనాల కోసమే పనుల ప్రతిపాదన

● చంద్రిక, జీఎంసీ ఉన్నతశ్రేణి కార్యదర్శి



మిర్చి సీజన్ డిసెంబరు నెలాఖరు నుంచి ప్రారంభమవుతుంది. అప్పుడు నిత్యం వేల సంఖ్యలో రైతులు మిర్చియార్డుకు వచ్చే అవకాశం ఉన్నందున వారి ప్రయోజనాల కోసమే మౌలిక సదుపాయాల కల్పన పనులకు ప్రతిపాదించాం. మిర్చియార్డుకు వచ్చిన రైతు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే సీఎం ఆదేశాల మేరకు అనేక పనులు చేపట్టాం. ఈ-పోస్ యంత్రాల ద్వారా మిర్చి టిక్కీల కాటాలు పకడ్బందీగా జరిగేలా చూస్తున్నాం. ప్రతిపాదన పనులు పూర్తయితే మౌలిక సదుపాయాలకు ఎక్కడా ఇబ్బంది తలెత్తదు.

రిజర్వుడు బోగీల్లోకి జనరల్ టిక్కెట్ ప్రయాణికులు

- ● టార్గెట్ల కోసం ఫైన్లు రాస్తున్న టీసీలు
- ● ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని ఆర్‌పీఎఫ్ సిబ్బంది
- ● ఇబ్బందులు పడుతున్న కన్‌ఫర్మ్‌డ్ టిక్కెట్ ప్యాసింజర్లు


గుంటూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): గతంలో రిజర్వేషన్ టిక్కెట్ లేకుండా రైళ్లలోని రిజర్వుడు బోగీలలోకి కాలు మోపే పరిస్థితి ఉండేది కాదు. ఇప్పుడు జనరల్ టిక్కెట్‌తోనే కాకుండా అసలు ఎలాంటి టిక్కెట్ లేకుండానే స్లీపర్‌క్లాస్ బోగీలలోకి కొందరు ప్రయాణికులు ఎక్కేస్తున్నారు. వీళ్ల వల్ల మహిళలు బిక్కుబిక్కుమంటూ రాత్రంతా నిద్రకు దూరమై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక టాయ్‌లెట్స్ వద్దకు కూడా వెళ్లలేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. స్లీపర్‌క్లాస్ బెర్తుల మధ్యన అన్ రిజర్వుడు ప్రయాణికులు చేరి కూర్చోవడం, నిద్రపోవడం వంటివి చేస్తుండటంతో బెర్తులలో ఉన్న కన్‌ఫర్మ్‌డ్ టిక్కెట్ ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పండగల రద్దీ రోజుల్లో అయితే కన్‌ఫర్మ్‌డ్ టిక్కెట్‌లు ఉన్న ప్రయాణికులు కనీసం వాళ్ల సీట్లలో కూడా కూర్చోలేని పరిస్థితి రైళ్లలో తలెత్తుతోంది. ఈ పరిస్థితిపై ఆన్‌బోర్డు టీసీలకు ప్రయాణికులు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. మరోవైపు ఆర్‌పీఎఫ్ గార్డులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో ముఖ్యంగా స్లీపర్‌క్లాస్ ప్రయాణం ఇటీవలి కాలంలో ప్రయాణికులకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తోంది. ఈ క్రమంలో అక్కడి నుంచి వెళ్లిపోవాలని ప్రయాణికులు ఎవరైనా కోరితే అందుకు ఎదురు సమాధానాలు చెబుతూ గొడవలకు దిగుతున్నారు. రైల్వే శాఖ ఈ పరిస్థితిని నిలువరించకపోతే భవిష్యత్తులో రైలు ప్రయాణమంటేనే మహిళలు భయపడిపోయే పరిస్థితి నెలకొంటుంది.

రైల్వే చట్టం ప్రకారం కన్‌ఫర్మ్‌డ్, పార్షియల్ కన్‌ఫర్మ్‌డ్ టిక్కెట్ ప్రయాణికులను మాత్రమే రిజర్వుడు బోగీలలోకి అనుమతించాలి. ఏవైనా బెర్తులు ఖాళీ ఉన్నప్పుడు మాత్రమే జనరల్ టిక్కెట్ ప్రయాణికులకు ఫైన్ చెల్లించుకొని బెర్తు నంబరు కేటాయించాలి. ఆ ప్రయాణికుడి పూర్తి వివరాలు కూడా నమోదు చేసుకోవాలి. ఈ నిబంధనలను ఆన్‌బోర్డు టీసీలు పాటించడం లేదు. కేవలం తమకు కేటాయించిన ఫైన్‌ల లక్ష్యాన్ని అధిగమించేందుకు జనరల్ టిక్కెట్‌తో లేదా టిక్కెట్ లేకపోయినా సరే ఫైన్ రాసేసి ఇష్టం వచ్చినచోట కూర్చోమని అనుమతిస్తున్నారు. ఇలా చేయడాన్ని ఆర్‌పీఎఫ్ సిబ్బంది నిరోధించాలి. వాళ్లు కూడా చేతులు కట్టుకోవటంతో ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల దసరా పండగ సమయంలో గుంటూరు మీదుగా ప్రయాణించిన అన్ని ఎక్స్‌ప్రెస్/సూపర్‌ఫాస్టు రైళ్లలో ప్రయాణికులు ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఉత్తరాది, పశ్చిమ రాష్ట్రాల నుంచి వచ్చే రైళ్లలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందని ప్రయాణికులు తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అమృత్ సంవాద్ పేరుతో రైల్వే అధికారులు ప్రయాణికుల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. అయితే వాటిని ఆచరణలో పెడతారా, లేదా అన్నదే అనుమానంగా మారింది.

కలవరపెడుతున్న టూరెట్ సిండ్రోమ్..!

- ● చిన్న పిల్లలను వేధిస్తున్న వింత వ్యాధి
- ● కొవిడ్ తర్వాత పెరుగుతున్న బాధితులు
- ● బిహేవియర్ థెరపీతో పరిష్కార మార్గాలు

గుంటూరు మెడికల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పిల్లలు కన్ను గీటడం, ముక్కు ఎగబీల్చడం, గొంతు సవరించుకోవడం, అశ్లీల పదాలు వాడటం మామూలే. ఈ లక్షణాల సమూహారాన్ని సాధారణంగా టూరెట్ సిండ్రోమ్ అంటారు. పైన పేర్కొన్న లక్షణాలు సాధారణ లక్షణాలుగానే కనిపిస్తాయి. అయితే ఇవి సింగిల్ టిక్స్ (ఒకరిలో ఒకే లక్షణం)గా ఉంటే వింత అనిపించదు. కాని మల్టిపుల్ టిక్స్ (అన్నీ ఒకరి లోనే కనిపిస్తే) ఉన్నవారిలో మాత్రం టూలెట్ సిండ్రోమ్ పెద్ద సమస్యగా మారుతుంది. ఈ వ్యాధి ఉన్న వారికి సామాజికంగా వివక్ష ఎదురవుతుంది. గుంటూరు నగరంలో న్యూరాలజిస్టుల దగ్గరకు ఇటీవల పెద్ద సంఖ్యలో టూరెట్ బాధిత చిన్నారులు చికిత్సకు వస్తున్నారు.



చిన్న పిల్లల్లో కనిపించే వ్యాధి

టూరెట్ సింద్రోమ్ సాధారంగా చిన్నపిల్లల్లో కనిపిస్తుంది. వ్యాధిగ్రస్థుల్లో 80 శాతం మంది మగ పిల్లలే ఉంటారు. టూరెట్ జన్యు వ్యాధి. మెదడులోని బేసల్ గ్యాంగ్లియా, థలామస్, కార్టెక్స్ మధ్య న్యూరో నెట్‌వర్క్ సమన్వయం కొరవడటం వల్ల సంక్రమిస్తుంది. కొవిడ్-19 తర్వాత టూరెట్ సింద్రోమ్ కేసులు పెరుగుతున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. పిల్లల్లో వ్యాధిని సకాలంలో గుర్తించడం ముఖ్యం. తల్లిదండ్రులు తమ పిల్లల్లో ఇదొక ప్రవర్తనాపరమైన సమస్య గా భావిస్తున్నారు తప్పితే టూరెట్ సింద్రోమ్‌గా గుర్తించలేకపోతున్నారు. ఇది తర్వాత పలు సమస్యలకు దారి తీస్తోంది.

మల్టీపుల్ టిక్స్‌తో ఇబ్బందులు

టూరెట్ సింద్రోమ్ బారిన పడ్డ పిల్లలు పదే పదే నోటితో శబ్దాలు చేయడం, కన్ను కొట్టడం, గొంతు సవరించుకోవడం, అశ్లీల పదాలు ఉచ్చరించడం వంటివి చేస్తారు. వీటిని టిక్స్‌గా పిలుస్తారు. మల్టీపుల్ టిక్స్‌తో పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతాయి. కొందరిలో ఇవి స్వల్పంగా ఉంటే మరి కొందరిలో తీవ్రంగా ఉంటాయి. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తుంటాయి. ఇలాంటి వారి పట్ల బడిలో, బయట వివక్ష కనిపిస్తుంది. చదువులోనూ వెనుకబడతారు. టూరెట్ రోగులకు ప్రత్యేక వైద్యం అంటూ ఏమీ లేదు. లక్షణాలు తగ్గించేందుకు మందులు వాడతారు. కొందరిలో టూరెట్ లక్షణాలతో పాటు ఏడీహెచ్‌డీ, ఓసీడీ వంటి లక్షణాలు కలసి ఉంటాయి.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే కీలక పాత్ర

● న్యూరాలజిస్ట్ డాక్టర్ ఘంటా శ్రీనివాస్

టూరెట్ బాధిత చిన్నారుల చికిత్సల్లో వైద్యుల కన్నా.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాత్ర కీలకమని న్యూరాలజిస్ట్ డాక్టర్ ఘంటా శ్రీనివాస్ తెలిపారు. టిక్స్‌తో బాధపడే పిల్లల పట్ల వివక్ష చూపకుండా ఓర్పుగా వ్యవహరించి వారి పట్ల ఆదరణ చూపాలన్నారు. వీరి పట్ల టీచర్లు, తల్లిదండ్రులు కోప్పడితే.. వారు మరింత ఆందోళన చెంది లక్షణాల తీవ్రత పెరుగుతుందన్నారు. ఇలాంటి వారికి కాగ్నేటివ్ బిహేవియర్ థెరపీ, కౌన్సెలింగ్ వల్ల కొంత ఉపయోగం ఉంటుందన్నారు.



రెగ్యులేటరీ సంస్థల సలహాలతో ఆర్థిక మోసాల కట్టడి

● ఏఎన్‌యూ రెక్టార్ శివరాం ప్రసాద్

గుంటూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక మోసాలను అడ్డుకునేందుకు రెగ్యులేటరీ సంస్థల సలహాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ఆర్ శివరాం ప్రసాద్ అన్నారు. సోమవారం ధర్మపీఠం లీగల్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్, హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో హిందూ కళాశాలలో సెక్యూర్డ్ ఫైనాన్షియల్ ప్లానింగ్ అండ్ ఫ్రాడ్ ప్రివెన్షన్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూ కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీ రమణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో రెక్టార్ శివరాం ప్రసాద్ మాట్లాడుతూ, తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనుకునేవారు, అధిక ఆత్మవిశ్వాసంతో కొందరు ఆర్థిక నష్టాలను చవిచూస్తారని అన్నారు. ఆర్థిక మోసాలను అడ్డుకునేందుకు రెగ్యులేటరీ సంస్థల సలహాలు తీసుకోవాలని సూచించారు. అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ ఫౌండింగ్ ఛైర్మన్ డాక్టర్ దుంప శ్రీదేవి మాట్లాడుతూ, సెబీ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రతినిధులు విద్యార్థుల చెంతకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ధర్మపీఠం లీగల్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, మోసాల బారిన పడి కొందరు చిన్న వయసులోనే ఆత్మహత్యలు చేసుకుంటున్న ఉదంతాలు చూస్తున్నామని చెప్పారు. సెబీ సౌత్ ఇండియా జనరల్ మేనేజర్ ఎంకే శ్రీకాంత్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గుంటూరు రవి రాజా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు పెట్టుబడి సంస్థలలో మోసాలకు గురికాకుండా ఎలా ఉండాలో సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ చెరువు రామకృష్ణ మూర్తి, శెట్టిపల్లి శశికిరణ్, సంపతి సంతోష్ కుమార్, యర్రం శెట్టి శ్రీనివాసరావు, కుమారి తాళ్లూరి ప్రహర్షిత, కళాశాల విభాగాధిపతి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వి చక్రవర్తి, ప్రొఫెసర్ డాక్టర్ కె.లలిత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. కల్యాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు వైష్ణవి, వేదవతి, బాజీ బాబు, అభిలాష్ రెడ్డి, షబానా, అనిత, వెంకట కల్యాణ్, రాజేశ్వరి దేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రెక్టార్ శివరాం ప్రసాద్

అమరావతిలో ఆసియా అభివృద్ధి బ్యాంకు బృందం పర్యటన

తుళ్లూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) బృందం సోమవారం రాజధాని అమరావతి పర్యటనకు విచ్చేసింది. ఏడీబీ - వాటర్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్టార్ బృందంలోని సభ్యులైన నోరియా సైటో (సీనియర్ డైరెక్టర్), మనోజ్ శర్మ (డైరెక్టర్), సంజయ్ జోషి (ప్రిన్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టు), అశ్విన్ హోసూర్ విశ్వనాథ్ (సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్) తొలుత విజయవాడలోని సీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చారు. ఏడీబీ బృందానికి సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, అమిలినేని భార్గవ్‌తేజ్ స్వాగతం పలికారు. అనంతరం సీఆర్‌డీఏ, అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్)లోని ముఖ్య అధికారులతో బ్యాంకు బృందం సమావేశం కాగా రాజధాని అమరావతి నిర్మాణ పురోగతిని కమిషనర్ వివరించారు. అనంతరం బ్యాంకు బృందం మందడంలోని సీఆర్‌డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం, శాఖమూరు రిజర్వాయర్, నిర్మాణం పూర్తి చేసుకొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాల సముదాయాలు ఇతర భవనాలను పరిశీలించింది. ఆయా సైట్లలో సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. మందడంలో అమలుచేస్తున్న గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం (జీఆర్‌ఎం) గురించి అధికారులు బ్యాంకు బృందానికి వివరించారు. అర్జీల పరిష్కారంలో అమలవుతున్న జీఆర్‌ఎం విధానం పై బ్యాంకు బృందంలోని సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శాఖమూరు రిజర్వాయర్ వద్ద ఏడీసీఎల్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్ (పీఎంసీ), గుత్తేదారులతో బ్యాంకు బృందంలోని సభ్యులు కలిశారు.



అమరావతిలో పర్యటించిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సభ్యులు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

వినుకొండ రూరల్ సీఐగా బ్రహ్మయ్య బాధ్యతల స్వీకారం


రూరల్ సీఐ బ్రహ్మయ్య

వినుకొండ టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): వినుకొండ రూరల్ సీఐగా బ్రహ్మయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో రూరల్ సీఐగా పనిచేసిన ప్రభాకర్ వినుకొండ పట్టణ సీఐగా బాధ్యతలు చేపడతారని సమాచారం. నూతనంగా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మయ్యకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

కౌలు రైతు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

● తహసీల్దార్ బండి నిర్మల

రొంపిచర్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌలు రైతు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బండి నిర్మల సోమవారం తెలిపారు. 2890 కార్డులు అందజేయాలని లక్ష్యంగా అధికారులు నిర్దేశించారన్నారు. ఇప్పటివరకు 1770 కార్డులు మంజూరు చేశారన్నారు. ఇంకా 1120 కార్డులు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. కౌలు రైతులు పొలం పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు తీసుకొని సంబంధిత రెవెన్యూ అధికారిని సంప్రదించాలన్నారు.

8, 9 తేదీల్లో మండల స్థాయి ఆటల పోటీలు

రొంపిచర్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన రొంపిచర్ల జడ్పీ పాఠశాలలో ఈ నెల 8, 9 తేదీల్లో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు హెచ్ఎం సుభానీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో పోటీలు జరుగుతాయన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్, యోగా పోటీలు నిర్వహిస్తామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు.

గిరిజన గురుకుల పాఠశాల నిర్మాణానికి వినతి

చిలకలూరిపేట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మవారిపాలెం వద్ద గిరిజన గురుకుల పాఠశాల కోసం కేటాయించిన రెండున్నర ఎకరాల స్థలంలో తక్షణం పాఠశాల నిర్మాణాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీనునాయక్ సోమవారం చిలకలూరిపేట తహసీల్దార్ షేక్ హుస్సేన్‌కు వినతిపత్రం అందచేశారు. ప్రస్తుతం పట్టణంలోని పురుషోత్తమ పట్టణంలో ఉన్న ఈ పాఠశాల నిర్మాణానికి రూ.4కోట్లు ప్రభుత్వం కేటాయించిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ధర్నాకు ఉపాధ్యాయులు మద్దతుగా నిలవాలి: ఫ్యాప్టో

శావల్యాపురం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్‌లో ఫ్యాప్టో సంఘం ఆధ్వర్యంలో జరగనున్న ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా మద్దతుగా నిలవాలని ఫ్యాప్టో సంఘం నేతలు కోరారు. శావల్యాపురం జడ్పీ పాఠశాలల్లో సోమవారం ఉపాధ్యాయులను కలసి ధర్నాలో పాల్గొనాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నేత బిళ్లా రాజారమేష్, హెచ్ఎం విజయలక్ష్మి, నాయకులు వెంకటరత్నం, సురేష్, బోసు, గురుబాబు పాల్గొన్నారు.

పోట్లూరు జడ్పీ పాఠశాలలో మండలస్థాయి స్కూల్‌గేమ్స్

పోట్లూరు (శావల్యాపురం) అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడా పోటీలను పోట్లూరు జడ్పీ పాఠశాలల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పాఠశాల హెచ్ఎం సింగంశెట్టి అన్నపూర్ణమ్మ సోమవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 8,9 తేదీల్లో స్కూల్‌గేమ్స్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్కూల్‌గేమ్స్ మండల కో ఆర్డినేటర్ అనురాధ మాట్లాడుతూ అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు విడివిడిగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చెస్, యోగ, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామన్నారు.

ముక్కెళ్ళపాడులో ఉపాధి హామీ గ్రామ సభ

నూజెండ్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముక్కెళ్ళపాడులో అధికారులు సోమవారం ఉపాధి హామీ పనుల గుర్తింపు గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ సింగంశెట్టి వెంకట బాలప్రసాదు మాట్లాడుతూ రైతులు పండ్లు, పూల తోటల పెంపకానికి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు, ఉపాధి హామీ జేఈ వెంకటేశ్వర్లు, టీఏ సతీష్, ఎంపీటీసీ సీహెచ్ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రజా వేదిక

బొల్లాపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో పరిశీలించి ఉపాధి హామీ పనులపై మంగళవారం బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పీ మాధురి సోమవారం తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 24నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు, 33 పంచాయతీల్లో రూ.1576 కోట్లతో చేసిన అభివృద్ధి పనులను, రూ.771 ఉపాధిహామీ పనులపై పరిశీలించనున్నట్లు తెలిపారు.

భూముల సమస్యలు పరిష్కరించరూ..

నూజెండ్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండ్రప్రోలు, తిమ్మాపురం, వీ అప్పాపురం గ్రామాల అగ్రహార భూముల సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ జీ రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు గోపాలరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు హనుమంతారెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు వై.సత్యనారాయణ, మార్కాపురం అల్లురెడ్డి, అనుమోలు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా నూజెండ్ల ఆర్‌యూబీ

● గోతులలో నీరు నిలిచి అగచాట్లు
● మరమ్మతులు నిర్వహించాలని వాహన చోదకుల డిమాండ్


గుంతలతో ప్రమాదకరంగా ఉన్న నూజెండ్ల ఆర్‌యూబీ

వినుకొండ టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వినుకొండ-నూజెండ్ల వెళ్లే రైల్వే ఓవర్ బ్రిడ్జి తాకిడికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం మున్సిపాలిటీ, రైల్వే అధికారుల సమన్వయంతో ఆర్‌యూబీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టినప్పటి నుంచి నూజెండ్ల గ్రామానికి వెళ్లే ప్రజలు ఆర్‌యూబీలో నిల్వ ఉన్న నీటి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షపునీటిలో ఆర్‌యూబీ నుంచి వెళ్లాలంటే ద్విచక్రవాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని డ్రెయినేజీ కాలువల ద్వారా సీపేజ్ వాటర్ ఆర్‌యూబీలో చేరుతోంది. నిత్యం నీరు నిలిచి వాహనాల తాకిడికి అక్కడంతా గుంతలమయంగా మారింది. ఆ గోతులలో నీరు నిలిచి నిత్యం ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఆర్‌యూబీలోని గుంతలను పూడ్చి రాకపోకలకు మార్గం ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

● కలెక్టర్ కృతికా శుక్లా


అర్జీలు స్వీకరించి వారితో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక ద్వారా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు నుంచి అర్జీలను కలెక్టర్ కృతికా శుక్లాతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, జిల్లా రెవెన్యూ అధికారి కే మురళి అర్జీలను స్వీకరించారు. పీజీఆర్ఎస్‌లో 149 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు ఉండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కారచర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో సామాన్య ప్రజలకు పెద్ద ఊరట

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


వాహనాల షోరూం వద్ద నూతన ఆటోను నడుపుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0తో సామాన్య ప్రజలకు పెద్ద ఊరటని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం నరసరావుపేట పట్టణం రావిపాడు రోడ్డులోని వాహన షోరూంలలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. జీఎస్టీ తగ్గకముందు, తర్వాత నూతన ద్విచక్ర వాహనాల ధరలను పరిశీలించి పౌరులకు జీఎస్టీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ 350సీసీ కంటే తక్కువ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్టీ 28శాతం నుంచి 18 శాతంకు తగ్గిందన్నారు. బైక్‌లు, స్కూటర్‌లు కొనుగోలు చేసే మధ్య తరగతి ప్రజలకు రూ.5వేలు నుంచి రూ.21వేల వరకు ఆదాఅవుతుందన్నారు. వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లపై పన్నురేటు గణనీయంగా తగ్గాయన్నారు. ఇది రైతులకు ధరలలో రూ.10వేల నుంచి రూ.1.50లక్షల వరకు ఆదా అవుతుందన్నారు. ఇన్సూరెన్స్ ప్రీమియంపై 18శాతం జీఎస్టీ వల్ల రూ.500ల నుంచి రూ.2వేల వరకు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెలూన్లు, జిమ్ములు, సందర్శించిన జీఎస్టీ అధికారులు

చిలకలూరిపేట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సెలూన్లు, జిమ్ములు, బ్యూటీపార్లర్‌లను సోమవారం జీఎస్టీ జాయింట్ కమిషనర్ జాన్ స్టీవెన్సన్ సందర్శించారు. జీఎస్టీ సంస్కరణలలో భాగంగా జీఎస్టీని 18నుంచి 5శాతానికి తగ్గించారని, వాటిని అమలు చేయాలని వారిని కోరారు. వినియోగదారులు కూడా ఈ విషయం గమనించి చెల్లింపులు చేయాలని కోరారు. సంస్థల నిర్వాహకులు జీఎస్టీ తగ్గింపు వివరాల పోస్టర్లను దుకాణాలలో ప్రదర్శించాలని ఆయన సూచించారు. పోస్టర్లను జీఎస్టీ అధికారులు సంస్థల నిర్వాహకులకు అందచేశారు. కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ శ్రీదేవి, నోడల్ ఆఫీసర్ నిత్యానందం, సీనియర్ అసిస్టెంట్ సాయి చరణ్ పాల్గొన్నారు.

● నూజెండ్ల: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ ఐ వెంకటరావు అన్నారు. సోమవారం మండలంలోని పాత ఉప్పలపాడులో ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీలను తనిఖీచేసి గ్రామంలో పర్యటించి డ్రెయినేజ్, గ్రామ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. సూపర్ జీఎస్టీ ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రొడ్డా వీరాంజనేయ రెడ్డి, కొత్త పరబ్రహ్మారెడ్డి, రెడ్డి వెంకటరత్నం, రొడ్డా నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ శిక్షణ తరగతుల్లో డీఈవో పరిశీలన

గుంటూరు (విద్య) అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పల్నాడు డీఈవో చంద్రకళ సోమవారం పరిశీలించారు. నరసారావుపేటలోని వాగ్దేవి కాలేజీలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ మాట్లాడుతూ నైపుణ్యాలు పెంపొందించుకొని విద్యార్థులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో పల్నాడు విద్యాశాఖ ఏడీ టీపీ రమణ, ఎంఈవో సత్యనారాయణ సింగ్, ఏఎంవో పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రావెళ్ళ లక్ష్మీనారాయణకు ఘన నివాళి


రావెళ్ళ లక్ష్మీనారాయణ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామిరెడ్డిపేట పాత సమితి కార్యాలయం సెంటర్‌లో సీనియర్ టీడీపీ నాయకుడు రావెళ్ళ లక్ష్మీనారాయణ మూడో వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రావెళ్ళ లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, వనమా సాంబశివరావు, రావెళ్ళ నాగేశ్వరరావు, నల్లపాటి చిన్నబ్బాయి, కనుమూరి లక్ష్మి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది.

కారుమంచి రెవెన్యూలో రీ సర్వే పనులు ప్రారంభం

కారుమంచి (శావల్యాపురం) అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచి రెవెన్యూ పరిధిలోని వయ్యకల్లులో రీ సర్వే పనులను రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి సోమవారం ప్రారంభించారు. టీడీపీ మండల మాజీ ఉపాధ్యక్షుడు గోనుగుంట్ల వెంకట్రావు, గ్రామ సర్పంచ్‌లు గోనుగుంట్ల వెంకటేశ్వర్లు, మద్దినేని ఆంజనేయులు పాల్గొని భూమిపూజ చేసి రీ సర్వేని ప్రారంభించారు. మండల సర్వేయర్ రవికుమార్ మాట్లాడుతూ కారుమంచి రెవెన్యూ పరిధిలో మొత్తం 7226 ఎకరాల భూ విస్తీర్ణం ఉందని, ప్రతిరోజూ 6 సర్వే బృందాలతో రీ సర్వేని నిర్వహించడం జరుగుతుందన్నారు. రీ సర్వేకి రైతులంతా సహకరించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు దేవమ్మ, రాధ తదితరులు ఉన్నారు.

1620 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు


ర్యాక్ వద్ద వివరాలు తెలుసుకుంటున్న ఏడీఏ శ్రీనివాసరావు

నాదెండ్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాకు ప్రభుత్వం సోమవారం 1620 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని నరసరావుపేట ఏడీఏ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని సాతులూరులోని ఎరువుల ర్యాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాతులూరులో ఉన్న గిడ్డంగులను పరిశీలించారు. ఆయనతో పాటు వ్యవసాయ అధికారిణి టీ శ్రీలత, ఏఈవో జీపీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

12న తెనాలిలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

నరసరావుపేట రూరల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 12వ తేదీన తెనాలిలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దక్షిణామూర్తి, సత్య కుమారులు సోమవారం తెలిపారు. తెనాలిలోని నూకల రామకోటేశ్వరరావు కళావేదికలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నటు వారు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంఘ కన్వీనర్ డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నాదెండ్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూబాడు, గొరిజవోలు గ్రామాల్లో విద్యుత్ లైన్‌ల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను మంగళవారం నిలిపి వేస్తున్నట్టు డీఈఈ అశోక్ కుమార్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాల విద్యార్థి అదృశ్యం

● ఆచూకీ కనుగొని, బంధువులకు అప్పగింత

యడ్లపాడు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవులకు గ్రామానికి వెళ్లి తిరిగి పాఠశాలకు వస్తూ బాలుడు అదృశ్యమై, బాలుడి ఆచూకీ లభ్యమై బంధువులకు అప్పగించిన సంఘటన యడ్లపాడు మండలం బోయపాలెం పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. యడ్లపాడు పోలీసుల కథనం ప్రకారం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం రాచపూడి గ్రామానికి చెందిన గోసల సూర్యకుమారి కుమారుడు గోసల నాగతేజ (12) యడ్లపాడు మండలం బోయపాలెం పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. గత నెల 22న పాఠశాలకు దసరా సెలవులు ఇవ్వడంతో సొంత గ్రామానికి వచ్చాడు. సెలవులు ముగియడంతో పాఠశాలలో చేరేందుకు ఈ నెల 5వ తేదీన తల్లితో కలసి బోయపాలెంకు వచ్చాడు. పాఠశాలలో కుమారుడికి అవసరమైన వస్తువులు కొని ఇచ్చేందుకు స్థానికంగా ఉన్న దుకాణంలోకి వెళ్ళారు. తల్లి వస్తువులు తీసుకుంటుండగా బాలుడు కాలకృత్యాలు తీర్చుకుని వస్తానంటూ బయటకు వెళ్లి ఎంతకీ తిరిగి రాకపోవడంతో తల్లి చుట్టుపక్కల వెతికినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో ఆందోళన చెందిన ఆమె యడ్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా బాలుడి ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ అప్రమత్తమై ఉపాధ్యాయులతో కలిసి బాలుడి స్నేహితుల నుంచి వివరాలు సేకరించి చిలకలూరిపేటలోని స్నేహితుని వద్ద ఉన్నట్లు తెలుసుకున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయ బృందం వెళ్లి బాలుడిని వెంటబెట్టుకుని వచ్చి బంధువులకు అప్పగించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బాలుడి ఆచూకీని తెలుసుకుని అప్పగించినందుకు బంధువులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపగా బాలుడి ఆచూకీని కనిపెట్టేందుకు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు చూపిన చొరవను పలువురు అభినందించారు.



స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకుంటున్న అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం.విష్ణు ప్రియ, కావూరు ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రాజేష్, ప్రత్యూష

అసిస్ట్ సంస్థకు, కావూరు ఆరోగ్య కేంద్రానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

చిలకలూరిపేట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేటలోని ప్రముఖ సేవా సంస్థ అసిస్ట్, చిలకలూరిపేట మండలం కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు లభించాయి. ఈ అవార్డులను నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్ ఎం.విష్ణుప్రియ, కావూరు ఆరోగ్యకేంద్రం డాక్టర్లు రాజేష్, ప్రత్యూష నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాలు అందజేశారు.

క్యాజువల్ లేబర్‌ను కొనసాగించాలి

● జాస్తి వీరాంజనేయులు

నరసరావుపేట రూరల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ క్యాజువల్ లేబర్‌ను కొనసాగించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్‌కు ఢిల్లీలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలైన లేపాక్షి, గండికోట, నాగార్జునకొండ, అమరావతి తదితర ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. రాష్ట్రంలోని ప్రముఖ స్మారకాలు కట్టడాలైన అమరావతి, నాగార్జునకొండ, భట్టిప్రోలు, గుంటుపల్లి, గండికోట, లేపాక్షి, గుత్తికోట, చంద్రగిరి పోర్టు వంటి ప్రముఖ చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో సేవలందిస్తున్న వారిని కేంద్ర పురావస్తు శాఖ ఉద్యోగులుగానే పరిగణించాలని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత నెల 23వ తారీఖున జారీచేసిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న క్యాజువల్ వర్కర్లు అమరావతి సర్కిల్లో గత 15, 20 సంవత్సరాల నుంచి సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్మికులను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఇంటాక్ గుంటూరు చాప్టర్ సభ్యుడు మేకల రవీంద్రబాబు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు

నరసరావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నరసరావుపేట టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని పలు అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఒకటో వార్డు నరసింహస్వామి ఆలయం వీధిలో రూ.9.95లక్షల సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా వనమా సుబ్బారావు వీధిలో రూ.6.18 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ డ్రైయిన్, సీసీ కల్వర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కోవూరు బాబు, వనమా సాంబశివరావు, నల్లపాటి చిన్నబ్బాయి, వాసిరెడ్డి రవీంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురు తమకు ఇళ్లు ఇప్పించాలని కోరుతూ అర్జీలు ఇచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన పట్టణంలోని పేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను పాడుపెట్టకుండా లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, లేనిపక్షంలో ఆ ఇళ్లను అర్హులకు కేటాయిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి, వారికి అవసరం లేని ఇళ్లను ఇతరులకు కేటాయించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లోని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే స్థలాలు కేటాయిస్తుందన్నారు. దీపావళి నాటికి 3లక్షల గృహ ప్రవేశాలు జరగాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, అధికారులు గృహ ప్రవేశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ప్రత్తిపాటి సూచించారు.


రాష్ట్ర స్థాయిలో సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీల్లో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఉమ్మడి గుంటూరు జిల్లా జట్లు

సాఫ్ట్ బాల్ పోటీల్లో రొంపిచర్ల విద్యార్థుల ప్రతిభ


ఉత్తమ ప్రతిభ కనబరిచిన రొంపిచర్ల జడ్పీ పాఠశాల విద్యార్థులు అపర్ణ, చైతన్య

రొంపిచర్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల సాఫ్ట్ బాల్ పోటీల్లో రొంపిచర్ల జడ్పీ పాఠశాలకు చెందిన సాయి చైతన్య, అపర్ణ రాష్ట్ర ఉత్తమ ప్లేయర్స్ అవార్డులను అందుకున్నట్లు రొంపిచర్ల జడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సైదయ్య సోమవారం తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన సబ్ జూనియర్ బాలుర, బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలుర, బాలికల జట్లు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. గత నెల 22వ తేదీ నుంచి రొంపిచర్ల జడ్పీ పాఠశాలలో బాలుర, బాలికల జట్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బాలుర జట్టు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం, బాలికల జట్టు తృతీయ స్థానం సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు సైదయ్య తెలిపారు.


విద్యార్థిని రవళిని అభినందిస్తున్న హెచ్ఎం శైలజకుమారి, ఉపాధ్యాయులు

బ్యాడ్మింటన్‌లో వినుకొండ విద్యార్థిని ప్రతిభ

వినుకొండ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని బండారు రవళి సెప్టెంబరు 25 నుంచి 28 వరకు తమిళనాడులో జరిగిన జాతీయ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని తృతీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.శైలజ కుమారి తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో బి. రవళిని హెచ్ఎం బి.శైలజ కుమారి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్రీడాకారిణికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.రూత్ మేరి, కే రేణుక, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు భువనేశ్వరి, సీహెచ్ చంద్రశేఖర్, కోటేశ్వరరావులు క్రీడాకారునికి అభినందనలు తెలిపారు.

ఓడీఎఫ్ గ్రామాలను సందర్శించిన అధికారులు

వినుకొండ టౌన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదకంచర్ల, నరగాయపాలెం, చాట్రగడ్డపాడు, హస్సన్నాయునిపాలెం గ్రామాలను, నూజెండ్ల, శావల్యాపురం గ్రామాలను ఎంపీడీవో కార్యాలయానికి చెందిన డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, శావల్యాపురం ఇన్‌చార్జి ఎంపీడీవో యాకోబులు సోమవారం సందర్శించారు. ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించిన నేపథ్యంలో గ్రామంలోని పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకొని నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ సుబ్బరామయ్య, ఇంజనీరింగ్ అధికారి సైదావలి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రత్నబాబు, ఎంఆర్‌సీ కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

● జిల్లా కాంట్రాక్టు వర్కర్ల జేఏసీ నాయకుడు శ్రీనివాసరావు

వినుకొండ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13వ తేదీన చలో విజయవాడ, 15వ తారీకు నుంచి నిరవధిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని పల్నాడు జిల్లా కాంట్రాక్టు వర్కర్ల జేఏసీ జిల్లా నాయకుడు పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 2022 పీఆర్సీ ఒప్పందం ప్రకారం 17 నెలల ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని, జేఎల్ఎం గ్రేడ్2లకు సర్వీసు రూల్స్ వర్తించాలని, వారికి ప్రమోషన్స్ కల్పించాలని, విద్యుత్‌శాఖ మంత్రికి, ప్రభుత్వ పెద్దలకు, యాజమాన్యానికి పలు దఫాలుగా వినతి పత్రాలు ఇచ్చినా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. గత్యంతరంలేని పరిస్థితులలో రాష్ట్ర కమిటీలో చర్చించి సమ్మెకు వెళ్లాలని నిర్ణయం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాషా, భాస్కర్, బ్రహ్మం, వెంకన్న పాల్గొన్నారు.